## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:17 | బుధవారం ఆగస్ట్ 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రాజెక్టులపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం**





మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు



మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు



కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు విస్తృత ప్రచారం



ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి

- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టత

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు ఫేజ్-2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

- మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు విస్తృత ప్రచారం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..!



- పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు!
- ప్రతి పైలట్‌కు ఏడాదికి ఒకసారి పరీక్ష నిర్వహించే ప్రతిపాదన
- ప్రస్తుతం 10% పైలట్లకే డోప్ టెస్టులు
- నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా డీజీసీఏ
- విమాన భద్రతను దృష్టిలో పెట్టుకుని తుది నిర్ణయం
- ఎయిర్ ఇండియా పుకెట్--ఢిల్లీ ఘటనపైా్ాూxదీ దర్యాప్తు
- ఘటనలో 17 మందికి గాయాలు
- పైలట్-ఇన్-కమాండ్‌కు డోప్ టెస్ట్‌లో పాజిటివ్

2లో

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

**బీసీలకు రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించిన ఘనత టీడీపీదే**



- అవినీతి కేసుల విచారణను కక్షసాధింపుగా చిత్రీకరించడం తగదు
- గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి అన్యాయం
- బీసీల హక్కుల పరిరక్షణకు చివరివరకు న్యాయపోరాటం చేస్తాం

పేజి 2లో u

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

- 30 ఏళ్ల నాటి సంకల్పం నేడు సాకారం
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం
- ఫేజ్-1 ద్వారా కృష్ణా జలాల విడుదల
- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం



2లో

అమరావతి, ఆగస్టు 25
ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరువు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన



2లో







# సంపాదకీయం

## బీసీల అగ్రపథం.. చంద్రబాబు సంకల్పం

'జనాభాలో ఎక్కువ సంఖ్యలో ఉన్న అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే అసలైన లక్ష్యం కావాలి, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది' అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో నడుస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. బలహీన వర్గాలకు కేవలం ఆర్థిక సాయం మాత్రమే సరిపోదని, నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం ఉన్నప్పుడే వారి హక్కులు, రక్షణ చట్టాలు సరిగ్గా అమలవుతాయనేది ఆయన భావన. అందుకే చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. తాజాగా స్థానిక సంస్థల్లో బీసీలకు దూరమైన 34శాతం రిజర్వేషన్ల కల్పనకు నడుం బిగించారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు స్థానిక సంస్థల్లో దూరమైన 16,800 పదవులు బీసీలకు అందజేసేలా చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 1983 నుంచి నేటి వరకూ టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ వస్తున్నది. బీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకమైన రాజకీయ విప్లవానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలకు 20శాతం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లను అమలు చేశారు. ఎన్టీఆర్ అందజేసిన ప్రోత్సాహంతో దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తెలంగాణకు చెందిన దేవేందర్‌గౌడ్ సహా ఎందరో బీసీ నేతలు పాలనలో నూతన ఒరవడులు సృష్టించారు. వారే కాకుండా, స్థానిక సంస్థల్లోనూ బీసీ నాయకత్వం భళా అనిపించుకుంది.ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ పగ్గాలు అందుకున్న చంద్రబాబునాయుడు మొదటి నుంచి బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. 1987లోనే ఎన్టీఆర్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే, చంద్రబాబు ఆ సంఖ్యను 34శాతానికి పెంచారు. ఆనాడు బీసీల రాజకీయ ప్రాధాన్యానికి తీసుకున్న నిర్ణయం మరెందరో బీసీ నేతలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యమయ్యే అవకాశం కలిగించింది. తరవాత వచ్చిన ప్రభుత్వాలు కూడా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చాయి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్... నా బీసీలంటూనే విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షమేనని వారిపై జగన్ కక్షగట్టారు. రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా మేలు చేసే 'ఆదరణ' వంటి పథకాలను కూడా రద్దు చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ అందదండలు అందజేసే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు 10శాతం మేర కోత పెట్టారు.ఎన్నికల సమయంలో నారా లోకేశ్ తన పాదయాత్రలో బీసీ సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ వచ్చారు. జగన్ అసమర్థ, కక్షపూరిత పాలనతో విసినేసారిన బీసీలు... చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విజయమిచ్చారు. అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు... బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌లో ఇవ్వనన్ని నిధులు కేటాయించారు. ఒకవైపు ఆర్థిక భరోసానిచ్చే పథకాలు అమలుచేస్తునే... మరోవైపు సామాజిక రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం అమలుకు సిద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో చరిత్రలో బీసీలు ఎరుగని పథకాలు, నిధులు సీఎం చంద్రబాబు నాయుడు అందజేశారు. బీసీలకు మొదటి బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు. రెండో బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు కేటాయించారు. చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ తదుపరి చర్యకు పంపించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. నిధుల కేటాయింపే కాదు... సంక్షేమ పథకాలను అదే స్థాయిలో అమలు చేస్తున్నారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గీత కార్మికులకు మద్యం షాపులు, బార్ల వంటి వాటిల్లోనూ 10శాతం మేర కేటాయించారు. మద్యం షాపుల లైసెన్స్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33శాతం మేర రిజర్వేషన్లు, 50శాతం మేర సీనరేజీ మినహాయింపు ఇచ్చారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచారు. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేల నుంచి 25 వేలకు పెంచారు. నేతన్నలకు 200, 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకం కింద రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీపం--2 కింద 13.46 లక్షలకు పైగా బీసీ లబ్ధిదారులకు రూ.5,085.93 కోట్లు చెల్లించారు.

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మాజీ మంత్రి జోగి రమేశ్ తనపై చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని ఆయన కోడలు మేఘన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబ కలహాలపై మాట్లాడారు. "జోగి రమేశ్ దంపతులనే సొంత అమ్మానాన్న అనుకున్నా. కానీ, కొడుకు సమస్య ఏంటో తెలిసి కూడా మా అత్తగారు పెళ్లి చేశారు. ఆమె నాకు పెట్టింది గోరుముద్దలు కాదు.. విషపు ముద్దలు. నాకు గోరు ముద్దలు తినిపించానని జోగి రమేశ్ చెప్పారు.. నిజంగా ప్రేమ చూపిస్తే నాకు సమస్య వచ్చేది కాదు. భార్యాభర్తల సమస్యను పరిష్కరించకుండా వివాదం సృష్టించారు. అదనపు కట్నం తెస్తేనే నువ్వు హ్యాపీగా ఉంటావు అని మా అత్త అన్నారు. నా పుట్టింటి వారికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు .. పూర్తిగా బిజినెస్ ఫ్యామిలీ. పెళ్లికి ముందు వాళ్లు హిందువులు అని చెప్పారు. పెళ్లి అయ్యాక తెలిసింది వాళ్లు క్రైస్తవులు అని. ఇంట్లో అసలు హిందువుల పూజలు జరిగేవి కావు. క్రైస్తవం పాటించడం తప్పుకాదు.. కానీ, దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు.

మా అత్తగారు హిందూ దేవుళ్లపై అభ్యంతరకరంగా మాట్లాడేవారు. మా అత్తింట్లో బైబిల్ చదివినా నేను పట్టించుకోలేదు. జోగి రమేశ్ వాళ్ల ఇంట్లో అసలు పూజ గదే లేదు. నా దగ్గర ఉన్న ఆధారాలు అన్నీ పోలీసులకు అందజేశా. ఎఫ్‌ఐఆర్‌లోని ప్రతి ఆరోపణకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు వాటిని మీ ముందు ఉంచుతాను. నన్ను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేశారో బయటికి వచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే. సరైన సమయంలో అన్నీ బయటపెడతా. నాకు న్యాయం కావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వద్దకు వెళ్లిన మాట వాస్తవమే. ఆయన .. నా మేలు కోరి మంచి సూచనలు చేశారు. సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. మేం ఫిర్యాదు చేసేందుకు సీపీ వద్దకు వెళితే.. కేసు పెట్టవద్దని మా లాయర్‌తో మధ్యవర్తిత్వం జరిపారు. ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి వద్ద సెటిల్ చేసుకుందామని చెప్పారు. నేనున్నాను న్యాయం చేస్తా.. రాజీ చేసుకోవాలని సజ్జల సూచించారు. కాలయాపన తప్ప సమస్య పరిష్కరించేలా జోగి రమేశ్ ప్రవర్తించలేదు. వైఎస్ జగన్‌కు కూడా కలిసే ప్రయత్నం చేశా.. కానీ, కుదరలేదు. పెళ్లయిన రెండు నెలలకే రాజీవ్ నాపై నల్ అండ్ వాయిడ్ కేసు వేశారు. పెళ్లయిన రెండు నెలలకే విడాకుల కోసం రాజీవ్ ఎందుకు వెళ్లారు? ఆ విషయం నాకు ఆలస్యంగా తెలిసింది. విడాకుల కోసం రాజీవ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. నన్ను వదిలించుకునేందుకు అనేక కుట్రలు చేశారు. కుమారుడికి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామని నన్ను పుట్టింటికి పంపారు. ట్రీట్‌మెంట్ పేరు చెప్పడంతో నేను అత్తింటికి చుట్టపు చూపుగా వెళ్లేదాన్ని. మా తప్పు లేకుండానే ఏడాదిన్నరగా క్షోభ అనుభవిస్తున్నా. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా" అని మేఘన వివరించారు.

## పట్టణాభివృద్ధికి ఏపీ - యూకే కీలక ఒప్పందం

మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, యూకే ప్రతినిధి చాజ్ వాలియా ఒప్పందంపై సంతకాలు చేశారు. మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అమరావతిని ప్రపంచస్థాయి స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో యూకే సాంకేతిక సహకారం ఎంతో కీలకంగా నిలవనుంది.

రూ.40 వేల కోట్ల పనులకు అంతర్జాతీయ నైపుణ్యం

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో రూ.40 వేల కోట్లతో మౌలిక వసతుల పనులు చేపడుతున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆధునిక రవాణా, పర్యావరణహిత ప్రణాళికలు, ప్రాజెక్టు డిజైన్లలో యూకే నైపుణ్యాన్ని వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచశ్రేణి నగరంగా రాజధాని నిర్మాణం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా అమరావతిని టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు ఆధునిక టెక్నాలజీని వాడుతున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ విజయ రామరాజు, యూకే ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజినీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉంటున్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## మీ పోరాటానికి నా సెల్యూట్..

నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మనం చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.

రేవంత్ రెడ్డి లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.. ఇది ఒక మాసబ్ ట్యాంక్ పోరాటం కాదు.. ఒక కాలేజీ పోరాటం కాదు.. ఒక లక్ష మంది విద్యార్థుల పోరాటమనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. మాసబ్ ట్యాంక్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు హరీశ్ రావు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మొన్న ఢిల్లీలో చూశాం. నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మనం చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది.. ప్రభుత్వం వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు తెలంగాణలో లక్ష మంది అదే జెన్ జీ పాలిటెక్నిక్ విద్యార్థులు పోరాటం చూస్తున్నాము. గత 20 రోజులుగా ఈ జెన్ జీ విద్యార్థులు, ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు.

మహబూబాబాద్‌లో ఒక విద్యార్థి పోరాటం చేస్తుంటే ఒక సీఐ అతని గొంతు పట్టి పిసుకుతున్నారు.. ఈ విద్యార్థులు ఏమైనా టెర్రరిస్టులా..? అని నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా అని హరీశ్ రావు అన్నారు. మొన్న సూర్యాపేటలో ఒక పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేస్తే.. అక్కడున్న పాలిటెక్నిక్ అమ్మాయిలంతా పోలీసులను చుట్టుముట్టి ఆ విద్యార్థిని విడిపించిన వీడియో కూడా మనం చూశాం. జెన్ జీని తక్కువ అంచనా వేయకు రేవంత్ రెడ్డి..? నరేంద్రమోదీని, కేంద్ర ప్రభుత్వాన్నే గడగడలాడించింది ఈ తరం జెన్ జీ. అని హరీశ్ రావు హెచ్చరించారు. మా లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఒక్కటై కదిలితే నువ్వు సెక్రటేరియట్‌లో అడుగుపెడుతవా..? సెప్టెంబర్ 7న అసెంబ్లీ స్టార్ట్ అయ్యేలోపు ++ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..!

మొదటిపేజీ తరువాయి



ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులు (ఐఈజూవ ఎవరం) నిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు (ఖుఎఏశీమ్మూఖ ఛీఱబఎు) తెలిపారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐఆజూ) పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుణె-ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఆఆఐబీ) దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని ఫ్లైట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సైబర్ నేరాలతో రూ.30 వేల కోట్ల అక్రమ లావాదేవీలు

థాయిలాండ్ నుంచి దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది.

## అఖండ గోదావరికి ఘనంగా పుష్కర ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

**మోడల్ పుష్కర పంచాయతీల రూపకల్పన**

గోదావరి పరివాహక ప్రాంతంలోని 50 గ్రామాలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా సీతానగరం మండలంలోని ముని కూడలిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. కాలుష్య నివారణకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను నడపడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.

**నదిలో పటిష్ఠ భద్రతా చర్యలు**

నదీ స్నానాలు చేసే భక్తుల రక్షణ కోసం 2,697 రెస్క్యూ బోట్లను సిద్ధం చేయడంతో పాటు 8,955 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లను నియమిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.

అఖండ గోదావరిగా నిర్వహణ

గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు ఉపనదులు కలిసే నేపథ్యాన్ని పురస్కరించుకుని 'అఖండ గోదావరి' పేరిట పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

**కక్షసాధింపు ఆరోపణలు సరికావు**

అవినీతి, అక్రమాలపై దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంటే వాటిని బీసీలపై కక్షసాధింపుగా చిత్రీకరించడం సరికాదని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో బలహీన వర్గాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**రిజర్వేషన్ల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని మంత్రి విమర్శించారు. పాత చట్టం ప్రకారమే తాము రిజర్వేషన్లు అమలుకు చర్యలు చేపడుతున్నామని, బీసీల హక్కుల కోసం చివరివరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలను మార్చేందుకు 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నేడు నెరవేరిందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును, మూడు దశాబ్దాల తర్వాత తన చేతుల మీదుగానే ఈ నెల 31న ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగంగా 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు విడుదల చేయనున్నామని తెలిపారు. ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 ద్వారా 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలది మందికి తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రతి రైతు పొలానికి నీరు, యువతకు ఉపాధి, కుటుంబాలకు భరోసా కల్పించడమే తన సంకల్పమని వివరించారు.

ఈ వార్తా కథనంలో ఖాళీలతో కలిపి మొత్తం 1,180 అక్షరాలు ఉన్నాయి. ఖాళీలు మినహాయించి చూస్తే 1,012 అక్షరాలు ఉన్నాయి.

## ద్వారకాతిరుమలలో దళిత స్మశానం కబ్జా. పట్టించుకోని పంచాయతీ ఈవో-దళితుల ఆవేదన.




మొదటిపేజీ తరువాయి

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 25**


ద్వారకాతిరుమల గ్రామపంచాయతీ అధికారి తీరుపై దళితులు మండిపడుతున్నారు, గ్రామంలోని ఎస్సీ హిందూ స్మశాన వాటికను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్న, పంచాయితీ ఈవో మూడు నెలలుగా చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు సర్వే చేసి మ్యాప్ తేవలసి ఉండగా కానీ ఇక్కడ దళితులే సర్వేయర్ దగ్గరికి వెళ్లి మ్యాప్ తెచ్చి పంచాయతీ సెక్రెటరీ చేతిలో పెట్టారు. అయినా ఫలితం శూన్యం ద్వారకా తిరుమల ఎస్సీ హిందూ స్మశాన వాటిక ఆక్రమణ వ్యవహారంలో పంచాయతీ అధికారి తీరు విచిత్రంగా ఉంది, మూడు నెలల క్రితం గ్రామ సభలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు, మండల అభివృద్ధి అధికారికి గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన చర్యలు లేవు చివరికి బాధితులే స్వయంగా రెవెన్యూ సర్వేయర్ ని కలిసి, స్మశాన స్థలం మ్యాప్ తీసుకొచ్చి ఈవో కి అందజేశారు.మ్యాప్ చేతికి వచ్చాక అయినా ఆక్రమణ తొలగిస్తారనుకుంటే, ఇప్పుడు కొత్త కారణం చెబుతున్నారు. పక్కస్థలం వాళ్లకి నోటీసు ఇవ్వాలి అందుకే లేటు"అంటూ కాలం గడుపుతున్నారని దళితులు ఆరోపిస్తున్నారు. నోటీసు ఇవ్వడం నిబంధన ప్రకారమే అయినా మ్యాప్ వచ్చిన తర్వాత నోటీసు ఇవ్వడానికి నెలల సమయం ఎందుకని దళితులు ప్రశ్నిస్తున్నారు, 48 గంటల్లో ఇవ్వాల్సిన నోటీసుకు వారాలు గడుపుతుండటం వెనుక ఉద్దేశం ఏమిటని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మీరు చేయాల్సిన పని కూడా మేమే చేసి మ్యాప్ తెచ్చిచ్చాం, ఇక మీరు చేయాల్సింది నోటీసు ఇచ్చి ఆక్రమణ తొలగించడమే అది కూడా చేయకపోతే ఇంకెవరు చేయాలి. అని దళితవాద వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నోటీసు ప్రక్రియను వేగవంతం చేసి స్మశాన భూమికి పూర్తి రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో సుప్రసిద్ధ దివ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నగలు అదృశ్యం పై సీబీఐతో విచారణ జరిపెంచాలి.

**సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ లీడర్ పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి.**

జన సముద్రం న్యూస్ ఆగస్టు 25 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.





భక్త రామదాసు ఎంతో భక్తి శ్రద్ధ లతో విశ్వాసం కలిగి తన జీవితం ధారపోసి శ్రీ సీతా రామ చంద్ర లక్ష్మణ స్వామి వార్లకుచేయించిన అలనాటి మేలిమి బంగారు నగలు వజ్ర వైడు ర్యా లు మణి మాణిక్యాలు చేయించి , శ్రీరామ సేవలో పాల్గొన్న మహనీయులు భక్త రామదాసు గారు పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లుగా
జైలు జీవితం గడిపారు భక్త రామదాసు.
భక్త రామదాసు గారుతన భక్తి తపస్సు లతో ఆరాధించిన శ్రీ సీతా రామలక్ష్మణ స్వామి వార్లునడయాడిన పుణ్యభూమి భద్రాచలం ప్రసిద్ధ దివ్య క్షేత్రం గా విరాజిల్లు తున్నది.
భక్త రామదాసు ను గోల్కొండ జైలు నుండి విడుదల చేయుటకు ఆరు లక్షల వర హ లు , (బంగారురామమా డలు) రామోజీ లక్ష్మోజీలు(రామ లక్ష్మణులు) నైజాం
నవాబ్ తానీషా కు చెల్లించి భక్త రామదాసు ను చెరసాలనుండి విడిపించడం జరిగింది.
భక్తరామదాసువందలకోట్ల రూపాయల
తో శ్రీ సీతా రామ చంద్ర స్వామి వార్లకు చేయించిన అత్యంత విలువైన
నగలు, ప్రస్తుతం వున్నవి, స్వామివార్లకుఅలంకరించుచున్న ఆభ రణాలు, అధికారుల అధీనం లో ఉన్నవి గిల్ట్ నగ లా, డూప్లికేట్ శీఅవ ప్రశ్ఖుఎ ప్రశీశ్రీఎ న గలా? విచారణ సీబీఐ జుణ ద్వారావిచారణ చేపట్టాలని గౌరవ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్య కాంత్
గారి కి, హైకోర్టు చీఫ్ జస్టిస్ ాాఖ సింగ్ గారికి,
గౌరవ ప్రధాన
మంత్రి నరేంద్ర మోడీ గారికి,
ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి వినతి
పత్రాలు పంపినట్లు
సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా.
శ్రీనివాస్ రెడ్డి తెలియ చేశారు.
ఒరిజినల్ నగలు మాయం చేసినది ఏఅధికారుల హయాం లో జరిగింది, ఏ ప్రభుత్వం హయాంలో జరిగింది సీబీఐ జుణ విచారణ జరిపి నిజం నిగ్గు తేల్చాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.
తిరుమల తిరుపతి దేవస్థానం నగల మాయం జరిగినట్లు గానే భద్రాచలం దేవస్థానం నగల మాయం జరిగినట్లు భక్తులు ప్రజలు నమ్ముతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.
దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన రామయ్య నగల మాయం కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక మనోభావాలు దెబ్బ తింటాయని పిట్టా తెలిపారు.
సిబిఐ జుణ విచారణ చేపట్టి నిజాలు వాస్తవాలు బయటకు రావాలని వందల కోట్ల రూపాయలు పురాతన నగలు వజ్ర వైడు ర్యా లు మణి మాణిక్యాలు విదేశాల్లో ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తిరిగి తెప్పించి శ్రీ సీతా రామ చంద్ర లక్ష్మణ స్వామి వార్లకి సమర్పించాలని, ఈ విధంగా భక్తుల మనోభావాలకు న్యాయం చేయాలని దోషుల కు కఠినంగా శిక్షలువిధించా లని ప్రజలు భక్తులు కోరుతున్నట్లు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డితెలిపారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్





**ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో మొక్కలు నాటిన కలెక్టర్**

జనసముద్రం న్యూస్ ఆగస్ట్:25
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:

ఉబ్బనపల్లి ప్రసాద్ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు
ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి అవి మనుగడ సాగించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం రక్షణ కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు విద్యార్థులు తమ ఇళ్ల వద్ద పాఠశాల ఆవరణల్లో పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలకమైన మార్పు తీసుకురాగలమన్నారు
ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పచ్చదనం ఎంతో అవసరమని తెలిపారు జిల్లాలోని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు సమిష్టిగా కృషి చేసి వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు
ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాఠశాల విద్యార్థులు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కొరకు ప్రయత్నించే అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ 7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

జనసముద్రం న్యూస్ఆగస్ట్:25
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:



ఉబ్బనపల్లి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్ ఏఆర్ టీజీఎస్పీ విభాగాలతో పాటు ఎస్పీఎఫ్ జైళ్ల శాఖ ఫైర్ విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పడేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు జిల్లాలోని పేద గ్రామీణ గిరిజన మరియు మారుమూల ప్రాంతాలకు చెందిన యువతి యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు
ఈ కోచింగ్‌లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించబడుతుందని చెప్పారు పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 26-08-2026 నుండి 31-08-2026 వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి సమర్పించాలని సూచించారు
మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు
కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అర్హులైన మరియు ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు 06-09-2026 (ఆదివారం) నాడు కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు భద్రాచలం అలాగే మణుగూరు పట్టణాలలో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ అర్హత పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు
స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ శిక్షణా కేంద్రం మరియు ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రకటిస్తామని వెల్లడించారు సమాచారం కొరకు ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మొబైల్ నెంబర్ 8712682013 సంప్రదించవలసినదిగా తెలియజేశారు
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “పోలీసు ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కృషి చేసి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్‌ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలని కోరుతున్నాను” అని ఆకాంక్షించారు.

## వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన చేర్యాకర్ సర్పంచ్ శ్రీనివాసులు

వెల్దండ,ఆగష్టు,26(జనసముద్రం న్యూస్)



పర్యావరణాన్ని కాపాడుకోవడం మరియు గ్రామాన్ని పచ్చదనంతో నింపడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పిలుపునిచ్చారు, మంగళవారం చేర్యాకర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటారు, అనంతరం సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క సంరక్షించి మహా వృక్షాలుగా పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత ఆవశకమని అన్నారు, గ్రామ ప్రజలందరూభాగస్వాములై ఇండ్ల ఆవరణంలో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి చేర్యాకర్ గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ శ్రీనివాసులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్,గ్రామపంచాయతీ కార్యదర్శి బాలురాజు, ఏపీవో ఈశ్వర్, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్, జంగయ్య, బాలకృష్ణ,కృష్ణయ్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ రెండో దశలో మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలి

**మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి మండలం ప్రథమ స్థానంలో ఉండాలి**
**కత్తి రవీందర్ రెడ్డి**
**బూత్ స్థాయి ఏజెంట్లు గ్రామవార్డు ముఖ్యనేతలు తప్పనిసరిగా హాజరుకావాలి**

జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 25



నాంపల్లి.ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామం ప్రతి వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు మండల గ్రామ వార్డు ముఖ్యనేతలు తప్పనిసరిగా హాజరై ప్రక్రియను పర్యవేక్షించాలని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి సూచించారు ఈ సమావేశాల్లో సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటివరకు జరిగిన డిజిటలైజేషన్ వివరాలతో పాటు మరణించిన ఓటర్లు మ్యాపింగ్ కాని ఓటర్లు మార్పులు చేర్పులు అవసరమైన ఓటర్ల వివరాలను చదివి వినిపించనున్నారని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల నుంచి హాజరుకాని ఓటర్లు వలస వెళ్లిన ఓటర్లు మరణించిన ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల జాబితాను తీసుకుని పరిశీలించాలని ఆయా ఓట్లు ఎందుకు తొలగించబడ్డాయనే కారణాలను అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు అదేవిధంగా మ్యాపింగ్ కాని ఓటర్లు మార్పులు చేర్పులు అవసరమైన ఓటర్లకు సంబంధిత నోటీసులు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని తిరిగి బూత్ స్థాయి అధికారులకు అందజేసే ప్రక్రియను ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ బాధ్యతగా నిర్వహించాలని అన్నారు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను గుర్తించి వారిని నూతన ఓటర్లుగా నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మొదటి దశలో కష్టపడి పనిచేసి మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిపిన బూత్ స్థాయి ఏజెంట్లు నాయకులు రెండో దశలో మరింత సమన్వయంతో పనిచేసి మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అలాగే మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కత్తి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు

## విద్యార్థులకు బెల్టులు టైలు బూట్లను అందజేసిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

వెల్దండ,ఆగష్టు, 26(జనసముద్రం న్యూస్)



ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెల్టు,టై,ఐడి కార్డు, బూట్లు,చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చెరుకూరి రామరాజు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు, అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి అన్ని వసతులతో ప్రైవేటు పాఠశాలలకు సమానంగా చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు,విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్, జంగయ్య, మరియు ప్రధానోపాధ్యాయురాలు మౌనిక, ఉపాధ్యాయురాలు గీత పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి

జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 24 ఆగస్టు



ప్రతి మంగళవారం
టీజీఎస్ ఆర్టీసీ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది268వారం
పూలమాలము ఇప్పిచ్చినవారు ధర్మేందర్ కండక్టర్ సిద్దు కండక్టర్ లక్ష్మి కండక్టర్ ఎం వెంకన్న డ్రైవర్ శీను కండక్టర్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

## కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వేటు తప్పదా?.. పీసీసీకి అందిన నివేదిక

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.
నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. “అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సి ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు.

# పచ్చదనాన్ని కాపాడటం ద్వారా సమతుల్య వాతావరణం,

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. చెట్ల ద్వారా మనకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన



ఆహారం, ఆశ్రయం లభిస్తాయని, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.
అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని ఆర్.కె. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా కార్యక్రమానికి డి.సి.పి., మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాయలింగు, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, ఇందిరమ్మ ఇండ్లు పి.డి. బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పారదర్శకమైన కేటాయింపు కొరకు అర్హులైన లబ్ధిదారులకు లక్కీ డ్రా నిర్వహించి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లక్కీ డ్రా పద్ధతిన పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా ఆన్‌లైన్ లో http/bse.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెప్టెంబర్ 3వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ



మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్ / బి.సి. విద్యార్థులు 100 రూపాయలు, ఎస్.సి., ఎస్.టి., దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీయుత గౌరవనీయులైన రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ (ఆర్‌డిఓ) హుజూరాబాద్ గారి దివ్య సముఖమునకు నమస్కరించి వ్రాసుకున్న విన్నపము

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి**

హుజూరాబాద్ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెం: 1041/239 లో గల ఎ.0-20 ఓస్పష్టంగా లేదురి భూమి మా తాత నుండి తండ్రికి తదుపరి నాకు వచ్చినది. ఇది భూమి రిజిస్ట్రేషన్ రికార్డు, డిజిటల్ పాస్‌బుక్‌లో కలిగి ఉంది.
ఈ భూమికి సంబంధించి మా భూమి ప్రభుత్వం మాకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా, నోటీసు ఇవ్వకుండా మా వట్టా భూమిని "హైదరాబాద్ యూనివర్సిటీ" పేరుతో తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం తెలియకుండా నాకు తెలిసినది. ప్రస్తుతం భూ భారతి లో ఇది మా భూమి రికార్డు మారినది.
కావున ఇది విషయమై పూర్తి విచారణ జరిపించి మా భూమి రికార్డును యథాతథంగా పునరుద్ధరించుటకు లేదా పూర్తి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం చేయగలరని కోరుతూ విన్నవం చేస్తున్నాను.
పై విషయానుసారం తమరికి తెలియజేసేది ఏమనగా, నేను అనగా లోపేరు స్పష్టంగా లేదురి అకౌంట్ తండ్రి: విన్నరాములు, నివాసము:



హుజూరాబాద్ టౌన్ ఓ మండలం, సూర్యాపేట జిల్లా లోత భాగం కొంత అస్పష్టంగా అని నేను తమరికి చేయు ఫిర్యాదు ఏమనగా...
1) హుజూరాబాద్ రెవెన్యూ పరిధిలో సర్వే నెం: 1041/239 లో ఎ.0-20 గల భూమి మా తాతల నుండి తండ్రికి, తదనంతరం నాకు సంక్రమించినది. ఇది భూమికి రెవెన్యూ రికార్డు, డిజిటల్ పాస్‌బుక్ నెం:ౠా2970061042, ఖాతా నెం 1683 గా కలదు. ఇది భూమి తప్పు మాకు ఎటువంటి సమాచారం లేదు.
2) ఇది భూమి రికార్డు భూ భారతి లో కూడా కలదు. కానీ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం వారు "హైదరాబాద్ యూనివర్సిటీ" కొరకు అని చెప్పి టిప్పనిని ఓస్పష్టంగా లేదురి రిజిస్టర్ చేసిన భూమిని సేకరిస్తున్నారు.
3) ఇది పై తెలిపిన మా భూమికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా మా భూమి రికార్డును పూర్తిగా మార్చినారు. ప్రస్తుతం భూ భారతి లో మా భూమి రికార్డు పూర్తిగా పై తెలిపిన కంపెనీ/పేరు మార్చిన మారింది.
కావున దయచేసి తమరు ఇది మా భూమి రికార్డు, మా వద్ద గల ఆధారాలు పూర్తిగా పరిశీలించి మా భూమి రికార్డు యథాతథంగా పునరుద్ధరించుట లేదా చట్టబద్ధమైన మా భూమికి నష్టపరిహారం ఇప్పించి నాకు న్యాయం చేయగలరని మనవి చేస్తున్నాను.
ఇందు వెంట జత:
డిజిటల్ పాస్‌బుక్ సంబంధించిన ప్రతి
భూ భారతి ఆన్లైన్ అడ్రస్‌కి నా పేరున ఉన్న రికార్డు మరియు కాంపస్ పేరున మారినట్లు చూపిస్తున్న రికార్డు ప్రతిని జత చేయనైనది

# భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,





**రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ శ్రీధర్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో భూసేకరణ, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ, అటవీ అనుమతులు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాట్లాడుతూ భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి జిల్లాల వారీగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. అర్హత కలిగిన భూ నిర్వాసితులకు/భూ యజమానులకు పరిహారం చెల్లింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని, ఇంజనీర్ లు సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతంగా పని చేయాలని తెలిపారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పరిహారం చెల్లింపుల కోసం సుమారు 6 వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయనున్నందున, అర్హత కలిగిన కేసులను గుర్తించి, అవసరమైన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి ప్రతి కేసుకు టోకెన్ నంబర్ జనరేట్ చేసి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. భూసేకరణ పరిహారం చెల్లింపులు, అర్హత నిర్ధారణ, ఇతర సాంకేతిక/పరిపాలనా సమస్యలు ఎదురైన పక్షంలో సంబంధిత అధికారులు ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని, పి.డి. ఖాతాలో ఉన్న నిధులను వెంటనే భూ యజమానులకు చెల్లింపులు చేయాలని తెలిపారు. భూసేకరణ, ఆర్ ఆర్, అటవీ భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించి అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా భూసేకరణ పురోగతి, పరిహారం చెల్లింపులు, ఆర్ ఆర్ చర్యలు, అటవీ భూములకు సంబంధించిన అనుమతులు, పెండింగ్ సమస్యపై సమీక్షించారు.
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం, అటవీ శాఖ సంబంధిత అనుమతుల పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, భూ సేకరణ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వన మహోత్సవం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం (2026) లో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ పంచాయతీ అధికారి, డి ఆర్ డి ఓ పిడి. కిషన్, పాల్గొన్నారు, ఈ సందర్భంగా జైపూర్ ఇన్చార్జి ఎంపీడీవో, శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, జైపూర్ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మొక్కలను నాటి సంరక్షించనున్నట్లు, ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలని, మొక్కల ద్వారానే భూమిపై మానవుని మనుగడ కొనసాగుతుందని, పర్యావరణ



పరిరక్షణకు ప్రతి ఒక్క వ్యక్తి కృషి చేయాలని అన్నారు, జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్ మాట్లాడుతూ జైపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షిస్తామని అన్నారు, జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి మొక్కలను నాటాలని, అప్పుడే వాతావరణ సమతుల్యం బాగుంది, సమయానికి వర్షాలు పడతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండలం అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జైపూర్ మండలంలో విజయవంతం చేస్తామని, గ్రామాల వారీగా పెద్ద ఎత్తున మొక్కలను నాటుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, సర్పంచ్ గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏపీ డి శ్రీనివాస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ సర్కార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె. ఫణి బాల, ఉపాధి హామీ ఏపీఓబి. బాలయ్య, ఈసీ రాజమౌళి, గ్రామపంచాయతీ కార్యదర్శులు బి. ఉదయ్ కుమార్, పి. సురేష్, టి ఏ లు శృతి, శిరీష, పాల్గొన్నారు

# వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 26**
కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం వికలాంగుల సాధికారత (2026--2030) కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం మరియు సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.
ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని,వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం, విద్య, ఉపాధి మరియు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత,వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు

రోగనిరోధక శక్తి బలహీనపడినప్పుడు చిన్న చిన్న అంటువ్యాధులే కూడా ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్లే ప్రమాదం ఉంది. అందువల్ల ఎయిడ్స్‌పై ప్రజల్లో సరైన అవగాహన కలగడం చాలా అవసరం.




**వ్యాధి వ్యాపించే మార్గాలు**
ఎయిడ్స్‌కు కారణమయ్యే వైరస్ ఈ క్రింది మార్గాల ద్వారా వ్యాపిస్తుంది:
రక్షణలేని లైంగిక సంబంధాల ద్వారా
ఈ వ్యాధి సోకిన రక్తం ఎక్కించుకోవడం ద్వారా
ఒకే సూది లేదా సిరంజీని పలువురు ఉపయోగించడం ద్వారా
ఈ వ్యాధి ఉన్న తల్లి నుంచి శిశువుకు గర్భధారణ, ప్రసవం లేదా పాలిచ్చే సమయంలో
అయితే చేతులు కలపడం, ఆలింగనం చేసుకోవడం, కలిసి భోజనం చేయడం, ఒకే పాత్రలో తినడం లేదా తాగడం, దగ్గు లేదా తుమ్ము ద్వారా ఈ వ్యాధి వ్యాపించదు. ఈ విషయంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం చాలా ముఖ్యం.

**నివారణే ఉత్తమ మార్గం**
ఈ వ్యాధికి పూర్తిస్థాయి నయం చేసే చికిత్స ఇప్పటివరకు లేనప్పటికీ, జాగ్రత్తలు పాటిస్తే దీనిని నివారించవచ్చు.
రక్షిత లైంగిక సంబంధాలు పాటించడం
ఒకే సూది లేదా సిరంజీని పంచుకోకపోవడం
పరీక్షించిన రక్తమే వినియోగించడం
గర్భిణీలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవడం
ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయి. సమయానికి చికిత్స తీసుకుంటే బాధితులు సాధారణ జీవితం గడపగలరు.
**అపోహలు, వివక్షలను దూరం చేయాలి**
ఎయిడ్స్ ఉన్నవారిని దూరం పెట్టడం లేదా అవమానించడం సరైంది కాదు. వారిని మనుషులుగా గౌరవంతో చూడాలి. అవగాహన లేకపోవడం వల్లే భయం, అనుమానాలు పెరుగుతాయి. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం.
ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంచడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిని తగించవచ్చు. ప్రతి వ్యకి తన

సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కూడా చేస్తా అని ఆయన అన్నారు.ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు,నాయకులు నాగ భూషణ్,శ్రీనివాస్,మహేష్,రఫీక్,సుధాకర్, రవిందర్, అరుణ్,బాబ్జి, ప్రవీణ్,వాలంటీర్స్, వికలాంగులు,కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టండి..





**డిసిపి నారాయణరెడ్డి.**

**మహేశ్వరం, ఆగస్టు 25, జనసముద్రం న్యూస్:**
డ్రగ్స్ మహమ్మారిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి తరిమి కొట్టాలని మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నషాముక్త భారత్ అభియాన్ ఆధ్వర్యంలో వార్త మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రగ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమెందుకు ప్రతి మీడియా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. సమిష్టి కృషి ద్వారానే మాదకద్రవ్యాలను అరికట్టాలని అన్నారు. వ్యవస్థను మార్చడంలో మీడియా, పోలీసులు క్రియాశీలకంగా ఉండాలని అన్నారు. అభివృద్ధి చెందుతున్న మన దేశంలో డ్రగ్స్ మహమ్మారి విజృంభించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారి వల్ల కుటుంబానికే కాకుండా సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని అని అన్నారు. మీడియా తన కలం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన కోరారు.అన్ని విభాగాల సంస్థల సమన్వయంతో పనిచేసి డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాఘవరెడ్డి, జాయింట్ డైరెక్టర్ మానస కృష్ణకాంత్, శ్రీనివాస్ సీఐ ఈగల్, పి ఐ బి గాయత్రి, ఎంపీడీఓ శారదమ్మ, ఏసీపీ జానకి రెడ్డి, సిఐ రాఘవేందర్ రెడ్డి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డివిజన్ లియాఫి ఈసి మెంబర్‌కు ఘన సన్మానం

**-లియాఫి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఐలేని రాజేశ్వర్ రెడ్డి**

జగిత్యాల జిల్లా(జనసముద్రం న్యూస్ )ఆగస్టు 25,:



జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్‌లో మంగళవారం జగిత్యాల బ్రాంచి లియాఫి ఆధ్వర్యంలో ఈసీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో లియాఫి బ్రాంచికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ముఖ్యంగా సంస్థ బలోపేతం, సభ్యుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జోనల్ మెంబర్ నల్ల సత్తయ్య, కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డిలను జగిత్యాల లియాఫి బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఇద్దరు ప్రతినిధులకు లియాఫి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో డివిజన్ ఈసీ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లియాఫి సభ్యుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "జోనల్ పరిధిలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను. అలాగే డివిజన్ పరిధిలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్రాంచి ప్రతినిధుల సహకారంతో సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. లియాఫి సభ్యుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు సంస్థను మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యుల మధ్య సమన్వయం, ఐక్యత ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి సభ్యుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జోనల్ ఈసీ మెంబర్ నల్ల సత్తయ్య మాట్లాడుతూ జోనల్ పరిధిలోని సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బ్రాంచి స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. సమావేశంలో లియాఫి బ్రాంచ్ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు. సభ్యుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తూ, సంస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లియాఫి బ్రాంచి అధ్యక్షులు ఏనుగుర్తి వెంకటస్వామి, సెక్రటరీ గుండ నాగరాజు, కోశాధికారి కట్ట నర్సయ్య, మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు సత్యం, గుండయ్య, జాయింట్ సెక్రటరీ భూమన్న, ఈసీ మెంబర్స్ మహేష్, స్వప్న, లియాఫి సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రేగా కాంతారావు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: పేరం వెంకటేశ్వర్లు.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25.




మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేగా కాంతారావుపై నమోదైన కేసులను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని పేరం వెంకటేశ్వర్లు అన్నారు. మహిళ ఫిర్యాదు చేసి కేసు పెడితే ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సంబంధం ఏమిటో రేగానే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నిందలు వేయడం సరికాదన్నారు. రేగా కాంతారావు మాట్లాడే తీరు, పరుష పదజాలం ఉపయోగించడం ఆయన రాజకీయ సంస్కృతిని తెలియజేస్తోందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. రాజకీయంగా తాను అంత సమర్థుడినని భావిస్తే పినపాక నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో ఆయనను ఎందుకు తిరిగి గెలిపించలేదో ఆలోచించుకోవాలని అన్నారు. పినపాక నియోజకవర్గంలో హడావుడి రాజకీయాలు చేయడం తప్ప రేగా కాంతారావు సాధించింది ఏమీ లేదని పేరం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆయన వ్యవహారశైలిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు , ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యత కోసం వన మహోత్సవం.

జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25.




పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో సర్పంచ్ తొలేం స్వప్న ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ తొలేం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ తొలేం స్వప్న మాట్లాడుతూ పచ్చదనం
పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, పరిసరాలు, పాఠశాలల ఆవరణల్లో విరివిగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25.



పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు ఆగస్టు 31 చివరి గడువు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రామిరెడ్డి తెలిపారు. మంగళవారం పినపాక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద మాట్లాడుతూ చదువు మధ్యలో ఆగిపోయిన వారికి మరో అవకాశం కల్పించేందుకు పినపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, విద్యాభ్యాసాన్ని కొనసాగించాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓపెన్ విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేకపోయిన వారికి ఓపెన్ విద్యా విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన 15 ఏళ్లు నిండిన మహిళలు, యువత, అంగన్వాడీ, వెలుగు సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ పూర్తి చేయడం ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యను మధ్యలో మానేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యార్హతలను మెరుగుపరుచుకోవాలని కోరారు. సెలవు రోజుల్లో తరగతులకు హాజరై పరీక్షలు రాసి ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లు పొందవచ్చని తెలిపారు.

# ముదిగుంట గ్రామంలో వనమహోత్సవం,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:




మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలని జైపూర్ మండలం ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్ పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 లో భాగంగా ముదిగుంట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చునని, చెట్ల ద్వారా మానవులకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ముదిగుంట గ్రామాన్ని పచ్చదనంలో అగ్రస్థానంలో ఉంచడానికి గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళ్లనున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తి సంధ్యారాణి-పెద్దిరాజు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు బొల్లంపల్లి కిరణ్ గౌడ్, ప్రజలు పాల్గొన్నారు

# కూకట్ పల్లి మండలంలో 22ఏ, హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకంపై స్థానిక ప్రజలతో.. ప్రజా ప్రతినిధుల సమావేశం.

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 26


జన నాడి
www.jananadinews.com
09 Feb 2026 - Page 4

**విద్యా, వైద్యం ప్రభుత్వం బాధ్యత సమగ్ర అభివృద్ధికి బలమైన ప్రజా విధానాల అవసర**

జననాడి,ఫిబ్రవరి

దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన రెండు రంగాలు విద్య మరియు వైద్యం. ఒక దేశం ఎంత అభివృద్ధి చెందిందో అంచనా వేయాలంటే అక్కడి ప్రజలకు లభిస్తున్న విద్యా ప్రమాణాలు, ఆరోగ్య సేవల స్థాయి ఆధారంగా నిర్ణయించవచ్చు. అందుకే విద్య, వైద్య రంగాలు ప్రభుత్వపు ప్రధాన బాధ్యతలుగా పరిగణించబడుతున్నాయి. ఇవి కేవలం సేవలు మాత్రమే కాదు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులు.

**విద్య వ్యక్తి వికాసానికి పునాది**

విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తి. ఒక విద్యావంతుడు తన కుటుంబానికే కాకుండా సమాజానికీ దారి చూపగలడు. అందుకే ప్రతి చిన్నారికి ఉచిత, తప్పనిసరి మరియు నాణ్యమైన

ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు మెరుగుపరిస్తే విద్యార్థులకు మరింత అవకాశాలు కలుగుతాయి.

**వైద్యం ప్రతి పౌరుడి జీవన హక్కు**

సామాన్య ప్రజలకు భారంగా మారుతు అందుకే ప్రభుత్వం తన బాధ్యతను మర ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలి. ని విధానాలు కఠినంగా అమలు చేయాలి.

**సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ సంకల్పం అవసరం**

విద్యా, వైద్య రంగాలు బలంగా ఉన్నప్పుడు దేశం సమగ్ర అభివృద్ధి సాధి ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన స ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సా అసమానతలు తగ్గించి సమాన అవ కల్పించాలంటే ప్రభుత్వం స్పష్టమైన వి రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయా విద్యా, వైద్యం ప్రభుత్వం బాధ్యత మాత్రమే అది ప్రజల పట్ల ఉన్న రాజ్యాంగబద్ధమైన

కూకట్ పల్లి మండలంలోని పలు కాలనీలను 22 ఏలో చేర్చి నిషేధ భూములుగా మార్చడం, హౌసింగ్ బోర్డు స్థలాలను అమ్ముకోవడం వంటి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీలకతీతంగా సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ఈనెల26న (బుధవారం)ఉదయం 9 గంటలకు వసంత నగర్ డివిజన్ లోని ఎన్.ఆర్.ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించే ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు , కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ ఎమ్మెల్యే, లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ హాజరు అవుతున్నారు. పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని కెపిహెచ్బి కాలనీ, వసంత నగర్, బాలాజీ నగర్, కైత్లాపూర్, మూసాపేట్ డివిజన్ల పరిధిలోని 22ఏ బాధిత కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, స్థానికులు, యువకులు, మహిళలంతా కలిసి వచ్చి . రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల గోడు వినిపించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25.





ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మొలకలపల్లి రవి మాదిగ సూచన మేరకు పినపాక మండల ఇంచార్జ్ వల్లే పోగు వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ పినపాక మండల అధ్యక్షులుగా తోకల సాయికుమార్ మాదిగ ,గౌరవాధ్యక్షులుగా సోంపెల్లి తిరుపతి మాదిగ ఉపాధ్యక్షులు పూస వెంకటేశ్వర్లు మాదిగ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కాళ్ల సతీష్ మాదిగ, అధికార ప్రతినిది మంద కార్తిక్ ,ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి సతీష్ మాదిగ,ప్రచార కార్యదర్శి పుల్లెపోకు రాము మాదిగ ,సహాయ కార్యదర్శి బాచి పోగు ప్రవీణ్ మాదిగ ,కోశాధికారి సోంపల్లి కుమారస్వామి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వరికెల గోపయ్య,,సోంపల్లి ముతేష్, సోంపల్లి ప్రణయ్ ,సోంపల్లి సిసింద్రీ ,వడ్డూరి ముత్తయ్య ,వరికిల రవి , నలందసరి వెంకన్న ,వరికిల్ల వీర్రాజు,సోంపల్లి ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన తోకల సాయికుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గా పినపాక మీూూ పాయం వెంకటేశ్వర్లు.

**సభ్యులు గా భద్రాచలం మీూ డా,తెల్లం వెంకట్రావు నియామకం..**

జనసముద్రం న్యూస్ ఆగస్టు 25 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.




తెలంగాణ రాష్ట్రంలోనిట్రైబల్ ప్రజలవెల్ఫేర్ కోసం పథకాలు రూపొందించి అమలు చేయడం కోసం ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ నియామకం జరుగుతుంది. ఈ నియామకంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మ న్గాపినపాక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు, సభ్యులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఈ ప్రాంత గిరిజన ప్రజలు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ పథకాలు రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించాలని ట్రైబల్స్ కోరుతున్నారు. చైర్మన్ పాయం. వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు లకు శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల రవికుమార్ తెలిపారు.

# నేడే నాగార్జునసాగర్ డ్యాంలో నీటి విడుదల--- పల్నాడు జిల్లా కలెక్టర్

**హెచ్చరిక: పశు, పిల్లల ఆటతీరు, వ్యవసాయ మోటర్లు నిలిపివేయండి**

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

నాగార్జునసాగర్, 26 ఆగస్టు 2026 --- జిల్లా కలెక్టర్ పల్నాడు నేతృత్వంలో నీటి విడుదల ఏర్పాట్లు చేపట్టగా, స్థానికుల హితార్థంగా ముఖ్య హెచ్చరికలు విడుదలయ్యాయి. దేవారాజు కలెక్టరేట్ అధికారుల ప్రకారం, నేడు ఉదయం 10 గంటలకు నాగార్జునసాగర్ డ్యాంలో నీటి విడుదల చర్య ప్రారంభమవుతుంది. ప్రజా భద్రతకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జిల్లా కలెక్టర్ తెలిపారు: పోలీస్, రెవిన్యూ, నీటి వనరుల విభాగాలు సమన్వయంగా, డ్రోన్ వీడియోలతో పాటు పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అనుసరించవలసిన గైడ్‌లైన్లు ఇవీ:

పూర్తి నీటి విడుదల సమయంలో పశువులను డ్యామ్ తీరాలకు తీసుకు రావద్దు.

పిల్లలను నీటిలో స్నానం లేదా ఆటకు పంపరాదు.

వ్యవసాయ పనుల కోసం మోటర్‌లు లేదా ఇంజిన్లను వాడకూడదు.

ప్రతి గ్రామంలోని కార్యదర్శులు, పంచాయతీ సభ్యులు ద్వారా ఈ నియమాలను దండోర (ఘంటాచీరు/పెడల ద్వారా) ద్వారా తెలియజేస్తారు.

అప్రమత్తతకు లోనైన ఏవైనా వ్యక్తులంటే స్థానిక పోలీస్ లేదా రెవిన్యూ అధికారులుకు వెంటనే సూచించవలసిందిగా కోరారు.

పెట్రోలింగ్ బృందాలు మరియు అంబులెన్స్ సదుపాయాలు అప్‌డేట్ చేయబడ్డాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే ఈ నీటి విడుదల కార్యక్రమం సురక్షితంగా, గెలాక్టిక్గా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ప్రజలను ఈ హెచ్చరికను గౌరవించి సముచిత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తూ తెలిపారు.

# తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి,

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్‌లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, జీవనోపాధి కల్పించేందుకు స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, హస్తకళలు, వారసత్వ సంపదను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తూ బ్రాండ్ తెలంగాణను బలోపేతం చేయాలని తెలిపారు. పర్యావరణహిత పర్యాటకం లక్ష్యంగా ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో పర్యాటక ప్రాంతాల వర్గీకరణ చేసి ఆధ్యాత్మిక, వారసత్వ, పరిసరాల/ఇకో, హస్తకళల పర్యాటకంగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీట్ పి.జి.- 2026 పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.




పరీక్షకు సంబంధించి 14 జిల్లాలలో 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 17 వేల 627 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్షను పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 12 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్, సుమారు 3 వేల మంది ఎన్.బి.ఈ.ఎం.ఎస్. అబ్జర్వర్లు, సోషల్ మీడియా మానిటరింగ్, 600 మంది ఫ్లయింగ్ స్క్వాడ్లు, 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాల భద్రతకు ఆర్.ఎస్.ఎ. ఎన్‌క్రిప్షన్ విధానాన్ని వినియోగిస్తున్నామని, పరీక్షకు 60 నిమిషాల ముందు వి.పి.ఎన్. ద్వారా ప్రశ్నపత్రాన్ని అప్‌లోడ్ చేసి, పరీక్షకు 30 నిమిషాల ముందు పాస్‌వర్డ్ విడుదల చేయడంతో పాటు, అభ్యర్థి లాగిన్ అయిన తర్వాత మాత్రమే ప్రశ్నపత్రాన్ని డీక్రిప్ట్ చేసే విధానం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పరిశీలన చర్యలు చేపట్టి ఎ.ఐ. గ్లాసెస్, బ్లూటూత్ ఇయర్‌పీస్‌లు, స్పై కెమెరాలు, ఇతర డిజిటల్ పరికరాలను అనుమతించరాదని, అవసరమైన చోట స్థానిక పోలీసుల సహకారంతో ప్రవేశ నియంత్రణ చేపట్టాలని, పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వానాకాలం/ఖరీఫ్ సీజన్‌లో లోటు వర్షపాతం దృష్ట్యా సాగు విస్తీర్ణం, నీటి లభ్యత, రిజర్వాయర్ల



నీటిమట్టాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ మండలాల వారీగా వ్యవసాయ పరిస్థితులను అంచనా వేయాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా సూచనలు ఇస్తూ, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణను చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ, కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రాంతానుకూలంగా ప్రోత్సహించాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా క్రీడా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద సంస్కృతిపై కృషికి ప్రత్యేక గుర్తింపు

**హనుమకొండ ఆగస్టు 25 (జనసముద్రం)**
జానపద సంస్కృతిపై చేసిన కృషికి ప్రత్యేక గుర్తింపు లభించిందని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న అన్నారు. 2025 సంవత్సరానికి జానపద సాహిత్య పరిషత్, హైదరాబాద్ అందించే జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారానికి పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాసని సురేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం హంటర్‌రోడ్డులోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో డాక్టర్ బాసని సురేష్‌ను ఆచార్య గడ్డం వెంకన్న, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సురేష్ జానపదులపై 25కు పైగా వ్యాసాలు రాశారని, జానపద సాహిత్య అధ్యయనానికి



ఆయన చేస్తున్న కృషి ఎంతో దోహదపడుతోందని అభినందించారు. కనుమరుగవుతున్న జానపద కళారూపాలను వెలికితీసి, జానపద ప్రజల జీవన విధానం, సంస్కృతి, చరిత్రను సేకరించి తెలియజేస్తున్న సురేష్ కృషి అభినందనీయమని అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్‌రెడ్డి, డాక్టర్ గంపా నతీష్, పరిశోధకుడు సోనబోయిన సతీష్ కొనియాడారు. కార్యక్రమంలో పీఠం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ సందర్శన-ప్రధానోపాధ్యాయులు "సిహెచ్ శ్రీనివాసరావు"

**జిల్లాఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 25**
అల్లూరి జిల్లా కొయ్యూరు గిరిజన సంక్షేమ శాఖ బాలుర(1) ఆశ్రమ పాఠశాలలో 9, 10, తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఎలక్ట్రానిక్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ చదువుతున్న విద్యార్థులు ను పోలవరం జిల్లా రాజవొమ్మంగి 33/11 కె.వి సబ్ స్టేషన్ కి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. విద్యార్థులు అందరూ ట్రాన్స్ఫర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, కంట్రోల్ ప్యానెల్స్ ఇతర పరికరాలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ సరఫరా, విద్యుత్ పంపిణీ విధానం భద్రతా చర్యలపై అసిస్టెంట్ ఇంజనీర్ కొంగర అబ్బాయి దొర, జూనియర్




ఇంజనీర్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ఒకేషనల్ విజిట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా నిలిచిందని ఒకేషనల్ ఉపాధ్యాయులు బొడ్డు సిసింద్రీ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, 2026:**
ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణ ఎస్.ఐ., పి.సి. ఉచిత శిక్షణ కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ఎ.ఆర్.ఎస్.ఐ. సంపత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు శాఖలో ఎస్.ఐ., పి.సి. పోస్టుల కొరకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు



సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉత్తమ శిక్షకుల ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థులు ఏకాగ్రతతో నేర్చుకొని సిలబస్ పూర్తి చేయాలని, అవసరమైన మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు పూర్తి నైపుణ్యత కలిగి ఉండాలని, ఈ క్రమంలో జరిగే ప్రిలిమ్స్ పరీక్షలలో 10 వేల మంది ఎంపిక అయితే 2 వేల లోపు ఉండాలని, మెయిన్స్ లో 2 వేలకు 1 వేయి లోపు ఉండాలని, ఆ దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టులో పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై నైపుణ్యత పెంపొందించుకోవాలని తెలిపారు. ఉచిత శిక్షణ, ఉచిత పోటీ పరీక్షలకు తప్పనిసరిగా హాజరై వ్యక్తిగతంగా సామర్థ్యాన్ని తెలుసుకోవాలని,



సబ్జెక్టులోని ప్రతి అంశంపై పట్టు సాధించాలని, ప్రతి విషయాన్ని నోట్ చేసుకోవాలని తెలిపారు.
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ పరీక్షలకు ప్రతి రోజును కౌంట్ డౌన్ చేసుకోవాలని, సెలవుతో సంబంధం లేకుండా శిక్షణకు హాజరై నైపుణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. దినసరి అలవాట్లను మార్చుకోవాలని, శిక్షణపై ఏకాగ్రత పెంచుకోవాలని, ప్రతిరోజు నేర్చుకోవాలని తెలిపారు. లక్ష్యాన్ని సాధించేందుకు సంకల్పంతో ముందడుగు వేయాలని, ప్రతి పనిలో నైపుణ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఉన్నత స్థానాలను సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి-ఎంపీపీ బడుగు రమేష్ పిలుపు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 25**
అల్లూరి జిల్లా
కొయ్యూరు మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల ఎంపీపీ బడుగు రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌చార్జి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతో పాటు పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ విధానాలను వివరించాలని, ప్రతి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేలా కార్యకర్తలను సమాయత్తం చేయడమే సమావేశం ప్రధాన ఉద్దేశమని రమేష్ పేర్కొన్నారు. సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మహిళా సభ్యులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ వాలంటీర్లు, గృహసారథులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.



# 3డీ ముద్రణా కళలపై శిక్షణ విజయవంతంగా ముగింపు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 25**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 3డీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటిలో ఉపయోగించే వివిధ వస్తువులను తయారు చేసే విధానంపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఆగస్టు 24, 25 తేదీల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి "3డీ ముద్రణతో కళాకృతుల తయారీ" అనే అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకున్నారు. శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలోని మహిళల కోసం శాస్త్ర, సాంకేతిక కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలకు



చెందిన ప్రధాన పరిశోధకురాలు, సహాయ ఆచార్యురాలు డాక్టర్ బి. కీర్తి ప్రియా, ప్రాజెక్టు సహాయకుడు--1 పి.వి.కె.ఎస్. ప్రేమ్‌చంద్ వనరుల వ్యక్తులుగా పాల్గొన్నారు. విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ప్రతినిధులు కె. రవికుమార్, వి.వి.ఎస్.ఎస్.ఎస్. కుమార్ కూడా విద్యార్థినులకు 3డీ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా 3డీ సాంకేతికత, 3డీ రూపకల్పన, 3డీ ముద్రణ విధానాలపై విద్యార్థినులకు వివరించారు. చిన్నచిన్న గృహోపకరణాలను స్వయంగా రూపకల్పన చేసి, 3డీ ముద్రణ సాంకేతికత ద్వారా తయారు చేసే విధానాన్ని ఆచరణాత్మకంగా ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించడం ద్వారా విద్యార్థినులు భవిష్యత్తులో విద్య, స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని వనరుల వ్యక్తులు సూచించారు. శిక్షణ పొందిన విద్యార్థినులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. 3డీ సాంకేతికతపై ప్రాథమిక అవగాహనతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా పొందామని పేర్కొన్నారు. ఈ సాంకేతికత ద్వారా స్వయం ఉపాధి పొందడంతో పాటు భవిష్యత్తులో మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వినూత్న ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఉపాధి అవకాశాలుగా మలుచుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ప్రోత్సాహాన్ని అందించిందని విద్యార్థినులు పేర్కొన్నారు.
కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు బోండ్ల శేఖర్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మెరుగైన సౌండ్ సిస్టమ్ తో అద్భుతమైన అనుభూతి





**భీమవరంలో లైవ్ సౌండ్ డెమో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఆగస్టు 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
సంగీత ప్రియులు శబ్దాలను ఆస్వాదించే వారంతా మెరుగైన సౌండ్ సిస్టమ్ ద్వారా అద్భుతమైన లీనమయ్యే ఆడియో అనుభూతిని పొందడానికి ఇష్టపడతారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బైపాస్ రోడ్డులోని ఎస్ కన్వర్షన్ హాల్లో మంగళవారం గ్రేస్ పవర్ స్టార్స్ వారి లైవ్ సౌండ్ డెమో ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. సౌండ్ సిస్టమ్ లు శుభకార్యాల్లో తదితర కార్యక్రమాల్లో యువతను ఎంతగానో ఉర్రూతలూగిస్తాయన్నారు. పలు రకాల సౌండ్ సిస్టమ్ లతో భీమవరంలో ఎగ్జిబిషన్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. స్టోర్స్ ప్రొపెటర్ జి పవన్ మాట్లాడుతూ సౌండ్ మనసుకు ప్రశాంతతను ఇస్తుందని, వినోదంలో పూర్తి అనుభూతిని అందిస్తుందన్నారు. మెరుగైన సౌండ్ వల్ల సౌండ్ థెరపీ ఒత్తిడిని తగ్గించి, శరీరాన్ని రిలాక్స్ చేస్తుందన్నారు. డైనమైట్, ఏ పల్స్, సామ్సన్, సౌండ్ ఎక్స్, ఎన్ ఎస్ ఆడియో కంపెనీలతో లైవ్ సౌండ్ డెమోను ఏర్పాటు చేశామన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# డిండి ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 25 : డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ/ఏటిసిలో వివిధ ట్రేడ్ల యందు సీట్ల భర్తీకై మూడవ విడత వాక్ ఇన్ అడ్మిషన్,కౌన్సిలింగ్ ను 05-09-2026 న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్పీ లక్ష్మణస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై,14 సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా సెప్టెంబర్ 05




వరకు ఉదయం 11 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు,వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రానివారు రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 29-08-2026 నుండి 05-09-2026 ఉదయం 11 గంటల వరకు నిర్వహించే వాకింగ్ అడ్మిషన్,కౌన్సిలింగ్ కు అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం మెరిట్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అంగన్ వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే సోమిరెడ్డి అభినందన

**నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ఇంచార్జ్**
సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో ఇటీవల అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలుగా నియమితులైన 36 మందినియామక ఉత్తర్వులు అందుకుని నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలియజేసిన సోమిరెడ్డి అంగన్ వాడీ కేంద్రాల్లో అంకితభావంతో పనిచేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపు.



## షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ ఈ నెల 27న జిల్లాలో పర్యటనజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు, ఆగస్టు 25 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్, కమీషన్ సభ్యులతో కలిసి ఈ నెల 27వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఆగస్టు 27వ తేదీ (గురువారం) ఉదయం 10.30 గంటల నుంచి నెల్లూరులోని కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజల నుంచి వినతిపత్రాలను చైర్మన్ కే.ఎస్. జవహర్ స్వీకరిస్తారు. అనంతరం జిల్లా అధికారులతో పాటు మండల స్థాయి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ప్రత్యేకించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు సంక్షేమ పథకాలు, అత్యాచార నిరోధక చట్టాల అమలు, భూ సంబంధిత సమస్యలు, రిజర్వేషన్లు, ఇతర సంబంధిత అంశాలపై తమ ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించదలచిన వారు ఈ కార్యక్రమానికి హాజరై చైర్మన్‌కు నేరుగా తమ వినతులను సమర్పించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల మంజూరు, కనిగిరి రిజర్వాయరు అభివృద్ధి, అలాగే కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ( ఏఎంసి ) పరిధిలో రైతుల సౌకర్యార్థం డొంక రోడ్ల నిర్మాణం, అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి కి లేఖలు అందజేశారు. ఈ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. రైతుల ప్రయోజనాలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందుతుందని పేర్కొన్నారు.

## ఓటరుగా నమోదు అవ్వండి - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి : కొమెర దుర్గారావు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 25;
కొత్త ఓటరు నమోదుకు ప్రక్రియ ప్రారంభమైందని, మీ ఓటు -మీ హక్కు, ఓటరుగా నమోదు అవ్వండి - ప్రజాస్వామ్యాన్నిబలోపేతం చేయండి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు కోరారు. 18సం.లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ, 2008 అక్టోబర్ 1 లోపు జన్మించిన వారు అర్హులని దుర్గారావు అన్నారు. ఓటరు నమోదుకు ఆధార్ కార్డు, జననం ధృవీకరణ పత్రం, పదవతరగతి సర్టిఫికెట్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు ఐడి తీసుకొని, మీకు దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయం, మీసేవ, మీసేవ కేంద్రం లేదా www.nvsp.in ద్వారా అయినా మీరు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చు. దీనికి 31.8.2026 ఆఖరు తేదీగా నిర్ణయించారు అని దుర్గారావు తెలిపారు.



కొమెర దుర్గారావు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్,
మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు.

## పట్లవీడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పొలాల రీసర్వే ప్రోగ్రాం



జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 25;
వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ పరిధిలో పొలాల రీసర్వే ప్రోగ్రాం జరుగుతుంది. ఇందుకు రైతులు తమ సహకారాన్ని పూర్తిగా అందిస్తున్నారని జిటి సార్ తారక్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా తారక్ నాయక్ మాట్లాడుతూ.. రైతులు ఎవరైనా సరే తమ పొలాలను రీసర్వే చేయించుకొని తమకు సహకరించాలని కోరారు.

## కోటా వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కుక్కమూడి ప్రసాద్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 25;
నర్సరావుపేట పట్టణంలోని జాయింట్ కలెక్టర్ సంజనా సింహా ఇంటి పక్కన గల ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కోట చిన్నయ్య, మరియమ్మ ల మనుమరాలు, కోట ఆనంద్ బాబు, ఆనందకుమారి లో కుమార్తెఅక్షయ (డాలి) పుష్పాలంకరణ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.







నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.
ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జిలకు పార్టీ బలోపేతం,స్థానిక సంస్థల ఎన్నికలపై జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేశారు.
పార్టీలో అన్ని వర్గాలను సమన్వయపరచుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.
కూటమి ప్రభుత్వ రెండేళ్ల వెన్నుపోటు పాలన మరియు అక్రమాలను ప్రతి గడపకు చేరవేయాలన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో,ఎక్కడైనా అధికార పార్టీ దౌర్జన్యాలు, దాడులకు, తెగబడితే.. పార్టీ లీగల్ సేల్, ఐటి సెల్,ను ఉపయోగించుకొంటూ సంఘటితంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు.

## బీసీలకు దక్కాల్సిన వాటా దామాషా ప్రకారం దక్కాల్సిందే.

- ఒక బీసీలంతా సంఘటితంగా ఏకం కావాలి...
- B. P మండల్ జయంతి కార్యక్రమంలో....
- చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికిన రమేష్.

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 25,
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓ బీసీలు ఎంతమంది ఉన్నారో కేంద్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి అని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు అన్నారు స్థానిక బీసీ సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో దుర్గారావు మాట్లాడుతూ బీసీలు సామాజిక ఆర్థిక విద్యా రంగాలతో పాటు రాజకీయంగా అభివృద్ధి చెందాలి అంటే మండల కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని అన్నారు 1993 నుండి కేంద్రంలో ఓబీసీలకు 27% రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని 33 ఏళ్లుగా రిజర్వేషన్లు అమలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 10 శాతం కూడా లేరు అనేది వాస్తవం అని ఓబీసీలకు దక్కవలసిన ఉద్యోగాలను ఎవరు అనుభవిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు అదేవిధంగా 2008 నుండి ఉన్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు జరుగుతున్న ఓబీసీలు 14% కూడా పొందలేకపోతున్నారని దీనిపై కేంద్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేస్తే నిజాలు బయటపడతాయని దుర్గారావు అన్నారు జాతీయ పార్టీల వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీలకు జరుగుతున్న అన్యాయానికి కాంగ్రెస్ బిజెపిలు బాధ్యత వహించాలని దుర్గారావు అన్నారు ఏ కులానికి లేనివిధంగా క్రిమిలేయర్ బీసీలకు వర్తింప చేయడంతో ఉన్నత విద్య ఉద్యోగాలు బీసీలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికిన రమేష్ గోపాలకృష్ణ గోకలే వీరవరపు. నివాస్ మల్లవరపు శ్రీనివాస్ గుత్తుల సత్యనారాయణ బొక్కా నరేంద్ర జన్నిపల్లి రాంబాబు కోన దైరాజు సూరి గంగాధర రాజు అంగడాల రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.



## వివాదాస్పదంగా మారిన దేవాలయ భూముల కేటాయింపు

-ఒక డిప్యూటీ కమిషనర్ కేటాయింపు మరో డిసి రద్దు చేస్తూ ఆదేశాలు
-నిబంధనలు పాటించలేదని ఈవో పై డిప్యూటీ కమిషనర్ ఆగ్రహం
-ఏక పక్షంగా వేలం పాట నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేసిన డీసీ
-నిబంధనల ప్రకారమే -వేలంపాటలో భూమిని దక్కించుకున్నాం
-డిసి, ఏసీల సమక్షంలోనే వేలంపాట నిర్వహణ జరిగింది
-ధ్రువీకరణ పత్రాలతో మట్టం మురళి ఆవేదన.

నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
గూడూరు పట్టణంలోని శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానాలకు సంబంధించిన భూముల వేలం పాటల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా బహిరంగ వేలంపాట నిర్వహించకుండా కొంతమంది వ్యక్తులకే ఆలయ భూములు కేటాయించినట్లు ఆరోపణలు రావడంతో, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆ కేటాయింపులను రద్దు చేసి సెప్టెంబర్ 9వ తేదీన బహిరంగ వేలం ప్రకటిస్తామని తెలిపారు.
ముఖ్యంగా ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా గూడూరు మండలం వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చెందిన గూడూరు మండలం చెన్నూరు గ్రామం నందు గల సర్వే నంబర్ 1720 లో 0. 31 సెంట్లు, 323-1, ఏ.1-19,,323-2లో 1 ఏ.1.19 లో సెంట్లు భూమి ఉంది. చెన్నూరు గ్రామ పరిధిలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమిని మట్టం మురళికి 11 సంవత్సరాల కాలానికి లీజుకు కేటాయిస్తూ 9-4-2026 న డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి నిర్వహించిన వేలం పాటలో హెచ్చు పాట దక్కించుకున్న మట్టం. మురళి కి అప్పగిస్తూ ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఉన్నతాధికారుల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ఈ కేటాయింపు జరిగిందనే ఆరోపణలు,వినిపిస్తున్నాయి. ఇచ్చిన ధృవీకరణ కేటాయింపు ఆధారంగా మురళి లక్షల రూపాయలు ఖర్చు చేసి భూమికి మట్టి తోలించి చదును చేసినట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం (గూడూరు శ్రీ ధర్మరాజు స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో భూముల వేలంపాటకు ఏర్పాట్లు జరుగుతుండగా, ఎలాంటి ముందస్తు పత్రికా ప్రకటనలు ఇవ్వకుండా, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా వేలంపాట నిర్వహించడం సరికాదంటూ కొంతమంది స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం..
ఫిర్యాదుపై స్పందించిన దేవాదాయ శాఖ అధికారులు దేవాలయ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారి పరిశీలనలో శాఖాపరమైన అనుమతులు లేకుండా భూమిని ఎలా స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించినట్లు తెలిసింది. తాము నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించి భూమిని స్వాధీనం చేసుకున్నామని మట్టం. మురళి అధికారులకు వివరించినట్లుసమాచారం.
అయితే సంబంధిత కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని , దానికి కారణమైన ఈవో రవి కృష్ణపై కేసు నమోదు చేయాలని డిప్యూటీ కమిషనర్ వేలంపాట తగ్గించుకున్న మట్టం. మురళికి సూచించడంతో కంగుతున్నాడు. వివాదాస్పదంగా మారిన దేవాలయ భూముల కేటాయింపులు అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





## పేదలకు కార్పొరేట్ వైద్యమే లక్ష్యం



- 44వ డివిజన్‌లో ఘనంగా నారాయణ ఉచిత వైద్య శిబిరం
- 3 కోట్ల ఆన్ వీల్స్ వాహనంతో ఉచిత సేవలు
-మహబూబ్ ఖాన్ పార్కు వద్ద ఉచిత వైద్య శిబిరం ప్రారంభం
-నెల్లూరు ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో కంటి, దంత వైద్య సేవలు



నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
నెల్లూరు ప్రజలకు కార్పొరేట్ ఉచిత వైద్యాన్ని దరిచేరుస్తూ 44వ డివిజన్‌లో బృహత్తర వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది.కలెక్టర్ ఆఫీస్ సమీపంలోని మహబూబ్ ఖాన్ పార్కు వద్ద మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నారాయణ నేత్రజ్యోతి, నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.నారాయణ ఆసుపత్రి కంటి విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ సుధ, స్థానిక నాయకురాలు పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి పాల్గొన్నారు.
నెల్లూరు నగరంతో పాటు రూరల్ ప్రాంతాల్లోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు కప్పిర రేవతి, డాక్టర్ సుధ తెలిపారు. 44వ డివిజన్‌లో ఈ తరహా శిబిరాన్ని నిర్వహించడం ఇది మూడోసారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వైద్యం అందుతుందన్నారు. దీనికి తోడు నారాయణ మాతృసేవ పథకం ద్వారా గర్భిణులకు ఉచిత సురక్షిత ప్రసవాలు అందించి చీర-సారెలతో కూడిన ప్రత్యేక కిట్లను కూడా అందజేస్తున్నట్లు వివరించారు.ఇప్పటివరకు ఈ పథకాల ద్వారా 11,900మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, 7,000 మందికి పైగా నాణ్యమైన కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు, గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి మరియు తీవ్రమైన దంత సమస్యలు ఉన్నవారిని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేసి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ రోజువారీ శిబిరాల కోసం అన్ని రకాల అధునాతన వైద్య పరికరాలు కలిగిన 3 కోట్ల విలువైన నారాయణ ఆన్ వీల్స్ అందుబాటులో ఉంచామని, స్థానిక ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ పిట్టి నాగేశ్వరరావు ,డివిజన్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దర్శి హరికృష్ణ, జనరల్ సెక్రెటరీ పాలూరు బ్రహ్మం,కారం శెట్టి మహేష్, వెంకటరమణ,రమేష్ బాబు, స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## దళిత పేటలో సమస్యలపై సర్వే !

జనసముద్రం న్యూస్,గాజువాక, విశాఖపట్నం,ఆగస్టు26,
గాజువాక జోన్ 70వ వార్డు దళిత పారిశుద్ధ్యం కార్మికుల స్థానిక నివాసం యర్రగడ్డ కాలని ఇంటింటా కెవిపిఎస్ - సిఐటియు సామాజిక శంఖారావం సర్వే ఎం. రాంబాబు, గొలగాని అప్పారావు నిర్వహించారు. ఈనెల 27వ తేది ఉదయం 10 గంటల చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలన్నారు, దళిత కుటుంబాలకు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ అమలు చేయాలని, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్ సి హోదా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పునరుద్ధరించాలి అని అన్నారు దళిత కార్మికుల కుటుంబం వారసులకు ఇల్లు లేదా ఇంటి స్థలం మంజూరు కొరకు దరఖాస్తు, ఉచిత విద్యుత్ రాయితీ అమలు కై దరఖాస్తు, నూతన పింఛను కై దరఖాస్తు ఫారం ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం అవకాశం కలిపించే చర్యలు కొసం ఎవరు ఆర్జీలు వారే నేరుగా కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. ఎస్.లొవరాజు, పల్లెల నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,ఆగస్టు 26,2026



# ఈసారి ఖచ్చితంగా మా నాయకుడు మాట మీద నిలబడతాడు : పల్నాడు శ్రీను

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 25:**
ఎవరికి కనిపించినా కనిపించకపోయినా... 2027 ఫిబ్రవరి నెలలో మా నాయకుడు పల్నాడు ప్రజల జీవనాడి అయిన వరికపూడిసెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేపిస్తారు.
ఈసారి మాత్రం కచ్చితంగా మాట మీద నిలబడతారని పల్నాడు శ్రీను అన్నారు.

# దుర్గి లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంపాల్గొన్న జానకి రామయ్య





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, ఆగష్టు 25:**
ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో భాగంగా దుర్గి లో దుర్గి మండల టీడీపీ ప్రెసిడెంట్ జానకి రామయ్య ఇంటింటికీ తిరిగి రెండేళ్ల పాలన కాలంలో కూటమి అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసాపురం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**నరసాపురం ఆగష్టు 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురం పట్టణంలోని పలు వార్డుల్లో "రెండేళ్ల సంక్షేమం అభివృద్ధి, ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజల గడపకు చేరాలి. ప్రజల సమస్యలు పార్టీ నాయకత్వం దృష్టికి చేరాలి" అనే లక్ష్యంతో ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామరాజు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత




అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నరసాపురం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య చెప్పగానే స్పందన.. అంగన్వాడీ కేంద్రానికి కొత్త రూపు.



**కుందుర్పి ఆగష్టు 25 జనసముద్రం న్యూస్ :**
మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్3లో పెండింగ్‌లో ఉన్న పెయింటింగ్ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. అంగన్వాడీ కేంద్రానికి పెయింటింగ్ అవసరమున్న విషయాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే సేవాభావానికి నిదర్శనమని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ టి. ఈరన్న, ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప, టీడీపీ నాయకులు చాకలి రవి, కురుబ మహేష్, కుమ్మర నాగరాజు, అంగన్వాడీ ఆయా అక్కమ్మతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నాయకులు తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రాముఖ్యం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నెల్లూరు, ఆగస్టు 25, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
పరిసరాలతో పాటు, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో ప్రాముఖ్యం అని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ అన్నారు. ఆమె మంగళవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పబ్లిక్ హెల్త్ వర్కర్ల మరణించిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీలో పని చేసి మృతి చెందిన 7 మంది కుటుంబాలకు2 లక్షల చొప్పున 14 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మనో ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ఓటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పరిశుభ్రత అనేది పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతతో స్వచ్ఛ మున్సిపాలిటీ నిర్మాణానికి అందరు భాగస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం కాపాడడంలో కీలక పాత్ర పోషించేది పబ్లిక్ హెల్త్ వర్కర్లేనని వారిని అభినందించారు.




ప్రతి కుటుంబ సభ్యులు వారి ఇంటిని, పరిసరాల పరిశుభ్రతకు తడి - పొడి చేతలను వేరు చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలని తెలియజేశారు. తడి- పొడి చెత్తలను నిల్వ చేయడానికి ప్లాస్టిక్ బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు 786 రఫీ, పార్టీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి ,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు




**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25**
కమ్యూనిటీ హెల్త్ సెంటర్ విజయపురి సౌత్ లో విధులు నిర్వహిస్తున్న పరామెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి కింది డిమాండ్లను చేశారు:కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ జీతం ఇవ్వాలి.
కాంట్రాక్ట్ ఉద్యోగి మరణిస్తే, వారి కుటుంబానికి రే0 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.మరణించిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి.
మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్ అవకాశం కల్పించాలి.ఈపీఎఫ్ సౌకర్యం అందించాలి.హెల్త్ కార్డులు ఇవ్వాలి.
ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించి, హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధత, సంకల్పంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**- వింజమూరు వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**- గ్రామీణ ప్రాంతం నుంచి ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ అందుకునే స్థాయికి ఎదిగిన వెంకయ్య నాయుడు విద్యార్థులకు స్ఫూర్తి**
**-కళాశాల అభివృద్ధి, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు రూ.10 లక్షల విరాళం**
**-చదువుకున్న విద్యాసంస్థలకు సేవ చేయాలనే స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి**








**నెల్లూరు, ఆగస్టు 25, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత, సంకల్పాన్ని జీవితంలో భాగం చేసుకుంటే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, పూర్వ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవిత ప్రస్థానం విద్యార్థులకు గొప్ప ఆదర్శమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల్లో ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వెంకయ్య నాయుడు రాజకీయ ప్రస్థానం ఉదయగిరి నుంచే ప్రారంభమైందని గుర్తుచేశారు. సాధారణ గ్రామీణ కుటుంబంలో జన్మించి, వెనకబడిన ప్రాంతం నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, దేశ అత్యున్నత పదవుల్లో ఒకటైన ఉపరాష్ట్రపతి స్థాయికి చేరడంతో పాటు పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్న ఆయన జీవితం గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత, సంకల్పం అనే మూడు లక్షణాలను వెంకయ్య నాయుడు గారు తన జీవితంలో ప్రతి దశలో ఆచరించి చూపారని, జీవితంలో గెలుపును నిర్ణయించడంలో ఈ లక్షణాలు ఎంతో కీలకమైనవని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, పూర్వ విద్యార్థులు కూడా ఆయన జీవితం, ఆయన పాటించిన విలువలను తమ పిల్లలకు వివరించి, వారిలో మంచి లక్ష్యాలు, విలువలు పెంపొందించేలా చూడాలని పేర్కొన్నారు.

**చదువుకున్న విద్యాసంస్థలకు సేవ చేయాలి**

విద్య ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, చదువుతో పాటు పట్టుదల, క్రమశిక్షణను అలవర్చుకుంటే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని ఎంపీ అన్నారు. వెంకయ్య నాయుడు , ఆయన కుటుంబ సభ్యులు విద్య, సేవా కార్యక్రమాలకు అందిస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తుచేశారు. వెంకయ్య నాయుడు కుమారుడు హర్షవర్ధన్ బాబు ముప్పవరపు ఫౌండేషన్ తరఫున బుచ్చిరెడ్డిపాళెంలోని డీఎల్ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలకు 100 బెంచీలు అందజేశారని తెలిపారు. వెంకయ్య నాయుడు చదువుకున్న పాఠశాలకే సేవ చేయడం, అక్కడ చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. చదువుకున్న విద్యాసంస్థలను గుర్తుంచుకుని, వాటి అభివృద్ధికి తమ వంతు సేవ చేయాలనే స్ఫూర్తి పూర్వ విద్యార్థుల్లో ఉండాలని కోరారు.

**వైఆర్ జూనియర్ కళాశాలకు రూ.10 లక్షలు**

వింజమూరు వైఆర్ జూనియర్ కళాశాల 50 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, వారిని ఉన్నత స్థాయికి చేర్చిందని ఎంపీ గారు అన్నారు. ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడేలా రూ.10 లక్షలు అందజేస్తానని ప్రకటించారు. కళాశాల అభివృద్ధితో పాటు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు కూడా ఈ నిధులు ఉపయోగపడేలా కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారాన్ని కూడా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.

# పుట్టిన రోజులు, వ్రతాలు, వర్ధంతులతో కాలం గడిపేస్తున్న కూటమి ప్రభుత్వం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, ఆగష్టు 25:**
పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం లోని సరికొండ పాలెం, నాయుడుపాలెం, మాలపాడు, వెంకు పాలెం, పేరూరుపాడు మొదలగు గ్రామాల ప్రజలు డిజిటల్ మీడియా ద్వారా తమ గ్రామాలలోని సమస్యల గురించి తెలియజేసి, తమ గ్రామాలలో మౌళిక వసతులు కల్పించాలని, త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, అడిగినా కూడా పట్టని గ్రామాభివృద్ధి తో స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్ర ఎలా సాధ్యమో ప్రజలకు వివరించాలని కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నాను అని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ పులిమల రూబెన్ అన్నారు. గ్రామాలలో ప్రజలకు కల్పించవలసిన మౌలికవసతులు ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోతుందని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. పేరూరుపాడు గ్రామ షెడ్యూల్డ్ కులాల (మాదిగ) వారికి స్మశానం లేదు. స్మశానం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ 2026 మార్చి నెల 31వ తేదీన తహసిల్దార్ కి అర్జీ పెట్టుకున్నారు. పది రోజుల అనంతరం ఆ గ్రామ సర్వేయర్ వచ్చి చెరువు ప్రక్కన ఖాళీ స్థలం ఏమైనా ఉందేమో అని పరిశీలించి, అంతా చెరువుకు సంబంధించిన భూమి ఉన్నది తప్ప వేరే పోరంబోకు భూమి లేదు అని చెప్పినారని రూబెన్ అన్నారు. తర్వాత తాసిల్దారు ని మళ్ళీ కలవడం జరిగింది. కానీ అర్జీ స్వీకరించిన తాసిల్దార్ ట్రాన్స్ఫర్ అయిపోయి కొత్త తహసిల్దార్ రావడం జరిగింది. ఈ విషయం రూబెన్ స్వయంగా కొత్త తహసిల్దార్ తో చెప్పడం జరిగింది. ఐనా ఇప్పటి వరకు దానికి సమాధానం లేదు. అలాగే అదే గ్రామంలో మౌలిక వసతులతో పాటు, కుక్కల సమస్య, కోతుల బెడద విపరీతంగా ఉండడంతో సదరు గ్రామ కార్యదర్శి కి గ్రామ ప్రజలు 2026 ఏప్రిల్ నెల 13 వ తేదీ నాడు అర్జీ ఇవ్వడం జరిగింది. దానికి కూడా నేటికీ స్పందించిన దాఖలాలు లేవు. తరువాత మే నెల 14వ తేదీ నాడు మండల అభివృద్ధి అధికారి కి కూడా సదరు



పులిమల రూబెన్,ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్

విషయం తెలియజేయడం జరిగింది. అయినా ఫలితం శూన్యం. ప్రతి గ్రామంలో కూడా ఇదే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. మాలపాడు గ్రామంలో ఎస్సీ ప్రాథమిక పాఠశాల స్మశానంలో నిర్మించి వుంది మంచినీటి సదుపాయం లేదు, బాత్రూం సౌకర్యము లేదు. రేమిడిచర్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పై హై టెన్షన్ విద్యుత్ తీగలు వున్నవి. ఏ గ్రామంలో చూసిన మరుగు నీరు ప్రవహించే డ్రైనేజీ లేకపోవడం లేదంటే మురుగునీరు ఉన్న దగ్గరే నిలిచిపోవడం, దుర్గంధం వెదజల్లుతూ దోమలకు, కప్పలకు, పాములకు నిలయమై కనబడుతుంది. ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ చట్టం ప్రకారం వున్న నియమ నిబంధనలను పాటించడం లేదు. ఫలితంగా గ్రామ పరిపాలన తీరు దైవాధీనంలా మారింది. ప్రజలకు సరైన మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పడానికి కళ్ళ ముందు కనబడుతున్న ఈ కొద్ది సంఘటనలు చాలు అని ప్రజలకుతెలియజేస్తున్నాను అని అన్నారు. చట్టం ప్రకారం గ్రామాలలో సంవత్సరానికి నాలుగు సార్లు జరపవలసిన గ్రామసభలు జరగడం లేదు. గ్రామ సభలు జరగకుండా సమస్యలు ఎక్కడి నుంచి తెలుసుకుంటున్నారు? ప్రభుత్వం చేపడుతున్న పనులకు తీర్మానాలు ఎక్కడినుంచి వస్తున్నాయి? బడ్జెట్ ఎలా కేటాయిస్తున్నారు? ప్రజాధనంని గ్రామాల అభివృద్ధికి ఎలా ఉపయోగ పెడుతున్నారు? అని అధికారుల్ని అడుగుతున్నాను అని అన్నారు. పన్నులు చెల్లిస్తున్న ప్రజలు బాధ్యత కలిగి ఉండి చట్టం గురించి స్వయంగా తెలుసుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే ఈ వ్యవస్థ ఇలాగే కొనసాగుతూ ప్రజాధనం యథేచ్ఛగా దుర్వినియోగం అవుతుంది. అలాగే వినుకొండ మున్సిపాలిటి పరిధిలోని పదవ వార్డులో కుక్కలు, కోతులు బెడద చాలా తీవ్రంగా ఉందని కోతులు ఇళ్లల్లోకి చొరబడి ఇంట్లో వస్తువులు ఎత్తుకెళుతున్నాయి. మనుషుల్నిగాయపరుస్తున్నాయి.
దారిని నడుచుకుంటూ పోతున్న ప్రజలను కుక్కలు కరుస్తున్నాయి. ఈ విషయాలను తెలియజేస్తూ జూలై 15వ తారీఖున 102 మంది వార్డులోని ప్రజల సంతకాలతో కూడిన అర్జీ మున్సిపల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. ఒకనెల 15 రోజులు గడిచినప్పటికీ కుక్కలు, కోతుల సమస్య అలాగే ఉందని, నేడు కుక్క కరిచిందని ఒక కంప్లైంట్ కూడా మున్సిపాలిటీలో దాఖలు అయిందని, కొన్నిచోట్ల డ్రైనేజీ కాలువలు నిర్మించవలసి అవసరం ఉన్నదని తెలియజేశారు. కాబట్టి మిత్రులారా పై సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించండి. ప్రభుత్వం ప్రజలకు విధిగా చట్టబద్ధంగా అవసరమైన మౌలిక వసతులను కల్పించవలసిన బాధ్యతను కలిగి ఉన్నది. కాబట్టి మౌలిక వసతులను అడిగి మరీ సాధించుకోవడం మన హక్కు. ప్రజా సమస్యలను విస్మరిస్తూ ప్రజలకు పని చేయని సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరుతున్నాను అని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ అన్నారు.

# ఉత్సాహంగా ఓణం వేడుకలు గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ విద్యార్థుల సందడి





**జనసముద్రం న్యూస్,,జ్ఞానపురం,విశాఖపట్నం,ఆగస్టు26**
విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల వృక్షశాస్త్ర విభాగానికి చెందిన గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ (జిజిఎన్సి) విద్యార్థులు ఓణం పండుగను ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ పి. డి. కళాశాల యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. కె. మాణిక్య కుమారి క్లబ్ విద్యార్థులందరికీ ఓణం శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని అభినందించారు.

**ఓణం పండుగ ప్రాముఖ్యత:**

ఓణం కేరళలో అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక పండుగలలో ఒకటి. ఇది సామరస్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు, సమృద్ధి మరియు ఐక్యతకు ప్రతీకగా జరుపుకుంటారు. పురాణ కథనాల ప్రకారం, రాజు మహాబలి పాలనను ప్రజలు శాంతి, సమానత్వం, సౌభాగ్యాలతో కూడిన స్వర్ణయుగంగా గుర్తుచేసుకుంటారు. ఓణం పంటల పండుగగా కూడా ప్రకృతి ప్రసాదించిన సమృద్ధికి కృతజ్ఞతను తెలియజేస్తుంది.
తాజా పూలతో రూపొందించే పూకళం ప్రకృతి సౌందర్యానికి, సమృద్ధికి, ప్రజలకుప్రకృతికి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీక.ఈ కార్యక్రమంలో గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ద్వారా జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రకృతి పట్ల గౌరవం, పర్యావరణ స్పృహ మరియు సుస్థిర జీవన విధానం వంటి విలువలను విద్యార్థులు చాటిచెప్పారు.ఓణం ప్రత్యేక పోటీలలో భాగంగా విద్యార్థులు కళాశాల కారిడార్లను వివిధ రకాల పూలతో అందమైన పూకళాలు రూపొందించి అలంకరించారు. రంగురంగుల పూలతో రూపొందించిన ఈ పూకళాలు విద్యార్థుల సృజనాత్మకత, కళాత్మక ప్రతిభ, బృందస్ఫూర్తి మరియు ప్రకృతి పట్ల వారి అభిమానం చాటిచెప్పాయి. క్లబ్ స్టాఫ్ అడ్వైజర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సిస్టర్ హేమ ఆధ్వర్యంలో, క్లబ్ విద్యార్థి కార్యవర్గ సభ్యులు చరిత, శ్రవంతి, మోనికా, సాయి దీక్షిత, పాలిన్ తదితర విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.
సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో నిర్వహించిన ఓణం వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక వైవిధ్యం పట్ల గౌరవం, ఐక్యత, స్నేహభావం, ప్రకృతి పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత వంటి విలువలను మరింత బలోపేతం చేశాయి. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

# మాచర్లలో వ్యవసాయ వివిధ అంశాలపై సమీక్ష సమావేశం



జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

మాచర్ల: జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు ఆధ్వర్యంలో వెల్లివిరచిన సమీక్ష సమావేశం మాచర్ల ఉప పంచాయతీ పరిధిలోని మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో మాచర్ల సబ్‌డివిజన్‌లోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో ఈ క్రాప్ బుకింగ్, పంట ఆరోగ్య సంరక్షణ, ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి, ఫార్మర్ యాప్ డౌన్లోడ్స్ మరియు ఇతర శాఖల సంబంధిత అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. నియోజకవర్గ స్థాయిలో ఫార్మర్లు అవసరమైన సేవలు సక్రమంగా పొందేటట్లు, తొందరగా పద్ధతులు అమలు చేయాలని జిల్లా ఆదేశించారు.

జరిగిన సమీక్షలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమ విధులను నిబద్ధతతో నిర్వహించుకోవాల్సిన సూచన ఆదేశాలతో చెప్పబడింది. అలాగే రైతులకు అన్ని సందర్భాల్లో అందుబాటులో ఉండాలని, ఫార్మర్ సర్వీస్‌లు త్వరగా అందించేందుకు కార్యాలయాలు సమన్వయం పెంచాలని హితవు గుర్తించారు.

కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి, మండల వ్యవసాయ అధికారులైన వై. పుల్లా రెడ్డి, కె. లక్ష్మారెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# టెట్ అర్హత మార్కులను తగ్గించాలి - ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 25

ఎటువంటి మార్పులు లేకుండా స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయడానినీ నిరసిస్తూ జడ్పీహెచ్ స్కూల్ గర్ల్స్ లక్కిరెడ్డిపల్లి నందు నిరసన తెలియజేసిన ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్న ఎ పి యూస్ జిల్లా మీడియా ఇంచార్జి కరెడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతం లో నిర్వహించిన టెట్ కు ఎటువంటి మార్పులు లేకుండా స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు ఆగస్టు లో నిర్వహించిన టెట్ ఫలితాలు విడుదల చేసిన తర్వాత స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి కానీ ప్రభుత్వం తో అత్యుత్సాహంతో ముందుగానే స్పెషల్ టెట్ నిర్వహించడం విచారకరం కావున ప్రభుత్వం వెంటనే గతంలో జరిగిన టెట్ పరీక్ష ఫలితాలు విడుదల చేసి స్పెషల్ టెట్ పరీక్షలో అర్హతమార్కులను అన్ని కేటగిరీలకు 40%(60 మార్కులు ) గా నిర్ణయిస్తే ఉపాధ్యాయులందరికీ మేలు



జరిగినట్లు అవుతుంది. అంతేగాక టెట్ పరీక్షను ఆన్లైన్ విధానంలో కాకుండా ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వారు బోధించే సబ్జెక్టులో మాత్రమే టెట్ పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయినులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అపస్ సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఓటరుగా నమోదు అవ్వండి - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి : అక్కయ్య బుట్టి



జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

కొత్త ఓటరు నమోదుకు ప్రక్రియ ప్రారంభమైందని, మీ ఓటు - మీ హక్కు, ఓటరుగా నమోదు అవ్వండి - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి అని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు అక్కయ్య బుట్టి కోరారు. 18సం.లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ, 2008 అక్టోబర్ 1 లోపు జన్మించిన వారు అర్హులని అక్కయ్య బుట్టి అన్నారు. ఓటరు నమోదుకు ఆధార్ కార్డు, జననం ధృవీకరణ పత్రం, పదవతరగతి సర్టిఫికెట్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు ఐడి తీసుకొని, మీకు దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయం, మీసేవ, మీసేవ కేంద్రం లేదా www.nvsp.in ద్వారా అయినా మీరు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చు. ది . 31.8.2026 ఆఖరు తేదీ గా నిర్ణయించారు అని అక్కయ్య బుట్టి తెలిపారు.

# అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

ఏలూరు జిల్లాజీలుగుమిల్లి మండల కేంద్రంలో నిర్మాణం చివరి దశలో ఉన్న అన్నా క్యాంటీన్ భవనాన్ని పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు మంగళవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ఈ భవన నిర్మాణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అత్యున్నత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అన్నా క్యాంటీన్ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సేవలను అందించే కేంద్రంగా మారనున్నందున, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంబంధిత అధికారులను కోరారు.

ప్రజలకు నాణ్యమైన, తక్కువ ధరకు భోజనం అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్నా క్యాంటీన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# గుడ్లవల్లేరులో అనామలీస్ హియరింగ్.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.25.

మండల కేంద్రంలో నిర్వహించిన అనామలీస్ హియరింగ్ కార్యక్రమంలో మంగళవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అనామలీస్‌కు సంబంధించిన అభ్యంతరాలు, వివరాలను పరిశీలించి, సంబంధిత దరఖాస్తుదారుల నుంచి అవసరమైన సమాచారం స్వీకరించారు. హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ చంద్రం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వై ఆర్ జూనియర్ కళాశాల 50వ స్వర్ణోత్సవ వేడుకలు.

- ముఖ్యఅతిథిగా వింజమూరు విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం.
- పద్మ విభూషణ్ వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు గజమాలతో ఘన సత్కారం.
- విద్యతోనే సమాజ అభివృద్ధి.. క్రమశిక్షణ, పట్టుదలతో అసాధ్యాలు సుసాధ్యం: ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- డిటర్మినేషన్, డెడికేషన్, డిసిప్లిన్‌తో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- ఉదయగిరి ప్రజల ప్రేమాభిమానాలతోనే పల్లె నుంచి పద్మ విభూషణ్ వరకు, ఉదయగిరి నుండి ఉపరాష్ట్రపతి వరకు: వెంకయ్య నాయుడు



నెల్లూరు, ఆగస్టు 25, జనసముద్రం జిల్లా ప్రతిని ది.

వింజమూరు పట్టణంలో జూనియర్ కాలేజ్ 50 సంవత్సరాల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలలో మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఆనాటి కాలంలోనే విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి వింజమూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో ¯= జూనియర్ కాలేజ్‌ను స్థాపించిన రాజా సత్యనారాయణ కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యాసంస్థ ద్వారా వేలాది మంది విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు.

క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో విద్యను అభ్యసిస్తే అసాధ్యాలను సైతం సుసాధ్యం చేసుకోవచ్చని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వై ఆర్ జూనియర్ కాలేజ్ మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే డిటర్మినేషన్, డెడికేషన్, డిసిప్లిన్ అనే మూడు సూత్రాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ మూడు లక్షణాలను జీవితంలో ఆచరించి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నిదర్శనమని అన్నారు. వై ఆర్ జూనియర్ కాలేజ్ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు.

అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్, 'అసెంబ్లీ టైగర్' ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, యువత, విద్యార్థులు విలువలతో కూడిన విద్యతో పాటు క్రమశిక్షణను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. తాము ఇష్టపడిన లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడే తత్వాన్ని, పట్టుదలను, నిరంతర శ్రమను అలవర్చుకుంటే జీవితంలో వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు.

తన జీవిత ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, ఉదయగిరి ప్రాంత ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు, ప్రోత్సాహమే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయికి, పల్లె నుంచి పద్మ విభూషణ్ స్థాయికి తీసుకెళ్లాయని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

50 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వి ఆర్ జూనియర్ కాలేజ్‌ను అభినందిస్తూ, రానున్న రోజుల్లో ఈ విద్యాసంస్థ మరింత అభివృద్ధి చెంది మరెందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షిస్తూ వారి రెండు నెలల పెన్షన్ నుండి 5 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు.

ఈ స్వర్ణోత్సవ వేడుకలు కూటమి నాయకులు, కార్యకర్తలు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయకర్ టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ,శంకుస్థాపనకు పోటెత్తిన అంబేద్కర్ అభిమానులు







నరసాపురంఆగష్టు 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ మార్గదర్శకులు, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు నరసాపురం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొని నూతన కాంస్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా డా. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో నూతన కాంస్య విగ్రహ ఏర్పాటుతో పాటు పరిసరాల సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రూ.31 లక్షల 50 వేల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఈ అభివృద్ధి పనులకు ఎలాంటి నిధుల కొరత ఏర్పడినా, అవసరమైన మేరకు తన సొంత నిధులను సైతం వెచ్చించి పనులను పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్పష్టం చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు, ఆయన స్ఫూర్తికి ప్రతీకగా నరసాపురం అంబేద్కర్ సెంటర్‌ను మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు , ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, జనసేన నాయకులు వర్ధనపు ప్రసాద్ ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని, బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, కొల్లా బత్తుల వెంకటేశ్వరరావు, సోదదశి శ్రీధర్, ఇంజేటి దానం, దొండపాటి స్వాములు,నల్లి రాజేష్, కుసుమ కిరణ్ , కాకిలేటి ఆనంద్, నల్లి ప్రసాద్, బొమ్మిడి కృష్ణమూర్తి,గన్నబత్తుల సత్యవతి, బందేల భారతి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, ఈదా జోన్సీ, తోట అరుణ , కొప్పాడ కృష్ణవేణి, సముద్రాల సత్యవతి, పాకెరాలా రోజా, చాముండేశ్వరి మరియు ప్రజలు, జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత, మహిళా రక్షణపై అవగాహన,బాల్య వివాహాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన- సీఐ శ్రీనివాస్

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 25

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని సీహెచ్‌ఏ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు.

గ్రామస్థాయిలో చిన్నారులు, బాలికలు, మహిళలతో నిరంతరం సంబంధం కలిగి ఉండే అంగన్వాడీ కార్యకర్తలు వారి సమస్యలను ముందుగానే గుర్తించడంలో కీలక పాత్ర పోషించాలని సీఐ సూచించారు. బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, బాలలపై వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై వివరించారు.బాలికలకు 18 సంవత్సరాలు నిండకముందే వివాహం చేయడం చట్టవిరుద్ధమని, బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

పిల్లలపై శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులు జరిగినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే



సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో అనుమానాస్పద మార్పులు, భయం లేదా గాయాలు కనిపిస్తే ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.మహిళలు, బాలికలు వేధింపులు లేదా హింసకు గురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించేలా ప్రోత్సహించాలని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా గ్రామాలు, పాఠశాలల్లో నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్ పరిచయాలు, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని పంచుకోకుండా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకపోవడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యతో పాటు భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలల భద్రత, మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ, అంగన్వాడీ శాఖ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సాగు నిరాశాజనకం.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.25.



ఈ ఖరీఫ్‌లో రైతుకు సాగు నిరాశాజనకంగా మారింది. కూటమి ప్రభుత్వం వరి సాగు చేసుకోమని ప్రచార్భాటం చేసింది. తీరా కోటి ఆశలతో రైతులు సాగుకు ముందుకు వెళ్లి అవసరమైన ఖర్చులన్నీ చేసి చేతి చమురు వదిలించుకున్నారు. ఎల్‌నినో వచ్చిందంటూ...సాగునీటి ఎద్దడి వలన ఆరుతడి పంటలు వేసుకోవలసిందిగా శాస్త్రవేత్తలతో సమావేశాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ తరుణంలో సాగు చేసిన రైతులు దిక్కు తోచని స్థితిలోకి జారిపోయారు. కొన్ని చోట్ల రైతులు పంట వేయకుండా తమ సాగు భూములను వదిలేశారు. ఇలా గుడ్లవల్లేరు మండలంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో సాగు చేయకుండా రైతులు వదిలేశారంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు, ఆ భూముల్లో మేకలు, గొర్రెలు, గేదెలు మేత మేస్తున్న దశ్యాలు రైతన్న కడుపు తరుక్కుపోతున్నాయి. ఒకవేళ సాగు చేసే రైతులు ఉన్నా...సాగు నీరందక అస్తమానం ఇంజిన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. ఆ పంట కాల్వల్లో కూడా గుర్రపుడెక్క, తూడు, నోచు పెరిగిపోయి మేటేసుకుకోవటంతో ఇంజిన్లకు సైతం నీరెక్కకుండా గాలి వస్తోంది. సాగునీరు సవ్యంగా అందక ఆదిలోనే హంసపాదులా కలుపు సమస్యలతో రైతన్నకు ఖర్చు రెట్టింపు అవుతోంది. పంట కాల్వలకు సవ్యంగా సాగునీరందక పోవటంతో సాగునేల పైరు ఎదగన్వికుండా నెరలిస్తోంది.

# హరిశ్చరణ్ దేవగన్‌కు ఉదయ్ శంకర్ శుభాకాంక్షలు



గిద్దలూరు, ఆగస్టు 25 (జన సముద్రం న్యూస్)

బీజేపీ సీనియర్ నాయకుడు, నీచ్ అగ్రికల్చరల్ ఆర్గనైజింగ్ ఫార్మల్ లిమిటెడ్ చైర్మన్ హరిశ్చరణ్ దేవగన్ జన్మదినం సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు హరిశ్చరణ్ దేవగన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ కార్యక్రమాల విస్తరణ, కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించడంలో హరిశ్చరణ్ దేవగన్ కీలకంగా వ్యవహరిస్తున్నారని ఉదయ్ శంకర్ తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు, పార్టీకి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హరిశ్చరణ్ దేవగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ పంట క్రింద పంట నమోదు చేయించుకోవాలి.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.ఆగస్టు.25.




మండలంలోని శేరీ కల్వపూడి, కూచికాయలపూడిలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులకు ఏఓ ఎల్.సునీల్ నిర్వహించారు. వరి నాట్లు పూర్తి చేసిన రైతులు అందరూ కూడా వారి పంటను ఈ పంట క్రింద పంట నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. ఈ పంట నమోదు సెప్టెంబర్ 15వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు చేయించుకోవచ్చునని చెప్పారు. అలాగే పంట బీమా చేయించుకోని రైతులు ఆగస్టు 31వ తేదీ వరకు ఎకరానికి రూ.830 చెల్లించి బీమా రసీదు పొందవలసిందిగా తెలియజేశారు. రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాధారణ ఉద్యోగి. అసాధారణ విజయం.

# జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సతీష్ ఎంపిక.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.25.

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మండల కేంద్రంలోని పోస్టాఫీసులో పోస్టల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.నాగ సతీష్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పోస్టల్ సూపరెంటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ ట్రయల్స్‌లో సతీష్ అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నెలలో 13నుండి 16వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున సతీష్ బరిలోకి తలపడనున్నారని వెల్లడించారు. రాబోయే లక్నోలో జాతీయ పోటీల్లో సతీష్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయం సాధిస్తారని పేర్కొన్నారు. తద్వారా మచిలీపట్నం డివిజన్‌కి దేశంలోనే మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సతీష్‌ను సూపరెంటెండెంట్ శ్రీనివాస్, పోస్ట్ మాస్టర్ రాజ్‌కుమార్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# మోటుపల్లి గ్రామం నందు జరిగిన వెస్టీజ్ బ్రదర్ రమణ అంత్యక్రియలు

జనసముద్రంన్యూస్, మోటుపల్లి, ఆగష్టు 25:

వెస్టీజ్ మహా గురూజీ ఎమ్మెస్సార్ వారి యొక్క బ్రదర్ రమణ సార్ యొక్క అంతక్రియలు మోటుపల్లి గ్రామం నందు బాణాసంచా కాలుస్తూ ఘనంగా జరిగినవి. ఈ యొక్క కార్యక్రమానికి ఎమ్మెస్సార్ అసోసియేషన్ ప్రతి ఒక్క లీడర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు రమణా సార్ కి స్వర్గం లోక ప్రాప్తి కలగాలని, ఆత్మకి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు.



# మాజీ ఎమ్మెల్యే తలారిని పరామర్శించిన ద్వారకా తిరుమల వైఎస్ఆర్సీపీ నేతలు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 25 ద్వారకాతిరుమల ప్రతినిధి

గోపాలపురం మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్ చార్జ్ తలారి వెంకట్రావును ద్వారకాతిరుమల వైఎస్ఆర్సీపీ నేతలు మంగళవారం పరామర్శించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం దేవరపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తలారి వెంకట్రావును కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ద్వారకా తిరుమల సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, అచ్యుత ఏసుబాబు, బొండాడ సాత్వకి రావు, ములకాల పానకాలు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ జలాలతో పంటల సరళిలో మార్పులు

మాగుటూరు ఆగస్టు 25 (జన సముద్రం న్యూస్)




వెలిగొండ జలాలతో రైతుల మూడు దశాబ్దాల చిరకాల కోరిక నెరవేరబోతోందని మండల వ్యవసాయ అధికారి ఎస్. మనోహర్ అన్నారు. మాగుటూరు, మాగుటూరు తండా గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 31న వెలిగొండ జలాల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు వెలిగొండ ప్రాజెక్టు వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వెలిగొండ జలాలు అందుబాటులోకి వస్తే పొలాలు సస్యశ్యామలంగా మారడంతోపాటు భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీచార్జ్ అవుతాయన్నారు. నీటి లభ్యత పెరగడంతో ఈ ప్రాంతంలో పంటల సరళిలో మార్పులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు, పంటల ప్రణాళికలను అందిస్తామని చెప్పారు.

ఫసల్ బీమాలో నమోదు తప్పనిసరిఆగస్టు 31లోపు వరి సాగు చేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకోవాలని మనోహర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు పంటలకు బీమా చేయించుకోవాలని కోరారు. పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని, అప్పుడే పంట బీమా ప్రయోజనం వర్తిస్తుందని తెలిపారు.

ఏపీఎఫ్ఆర్‌లో పొలం కలిగిన ప్రతి రైతు 11 అంకెల ఫార్మర్ ఐడీ పొందాలని, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి అని చెప్పారు. ఐడీ కోసం సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఉద్యానవన అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలు, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఎందుకు ఇవ్వడం లేదు?

## మాజీ సైనికుల సమస్యను వెంటనే పరిష్కరించాలి: డా. షేక్ మహబూబ్ వలి



మార్కాపురం, ఆగస్టు 25 (జన సముద్రం న్యూస్)

దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రశ్నించారు.

మార్కాపురం పట్టణంలో మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, మాజీ సైనికులు, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ ఎం.ఎస్. 1241 ప్రకారం ప్రతి మాజీ సైనికుడికి 175 చదరపు గజాల ఇళ్ల స్థలం కేటాయించాల్సి ఉందని తెలిపారు.

మార్కాపురం జై జవాన్ యూనియన్‌కు చెందిన వందలాది మంది మాజీ సైనికులు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారని చెప్పారు. జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, తహసీల్దార్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సైనిక్ బోర్డు అధికారులను కలిసి తమ సమస్యను వివరించారని పేర్కొన్నారు.

ఆర్డీవో కార్యాలయం, మార్కాపురం కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా ధర్నాలు నిర్వహించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. గతంలో కలెక్టర్ సూచన మేరకు మాజీ సైనికులు హౌసింగ్ బోర్డును కూడా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.

దేశం కోసం తమ భర్తలను, కుమారులను కోల్పోయిన వీరనారీమణులు, వారి కుటుంబ సభ్యులు కూడా దాదాపు రెండేళ్లుగా తమ హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. మాజీ సైనికుల సమస్యను ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.

మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించి వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి ఎవరు అడ్డుకుంటున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని, మాజీ సైనికుల హక్కులను కాపాడాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు.

దేశ సైనికులు, మాజీ సైనికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

# ఆరోగ్యమే మహా భాగ్యంఆరోగ్య విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి


## కొవ్వాడ అన్నవరం - వెల్లుటూరు గ్రామంలో అసంక్రమిక వ్యాధుల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం ఆగష్టు 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఆరోగ్యమే మహా భాగ్యమని, ఆరోగ్య విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం కొవ్వాడ అన్నవరం - వెల్లుటూరు గ్రామంలో రీజువెన్ - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆధునిక ఆరోగ్య పరీక్షలు - అసంక్రమిక వ్యాధుల వైద్య శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలన్నారు. రక్తపోటు, గుండె, మధుమేహం, బిపి, షుగర్, ఈసీజీ, దంతం తదితర వైద్య పరీక్షలను అనుభవజ్ఞులైన వైద్యులచే అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు కు పలు వైద్య పరీక్షలను నిర్వహించారు.కార్యక్రమంలో వైద్య శాఖాధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.







ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారు.

# నేటి నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 25 ద్వారకాతిరుమల ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి ఈ నెల 29 వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వి.త్రినాధరావు తెలిపారు.ఆగమ శాస్త్రోక్తంగా ఈ ఉత్సవాలు జరుగుతాయని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. పవిత్రోత్సవాల కారణంగా ఈ నెల 29 వరకు నిత్యార్జిత కల్యాణాలు, ఇతర ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు చెప్పారు. భక్తులు సహకరించాలని కోరారు.

# కాళీపట్నం మాగలేరులో మూడు వేట పడవలు, వలలు ధ్వంసం

మొగల్తూరు, ఆగస్టు 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం కొత్తోట మాగలేరులో గుర్తుతెలియని దుండగులు మూడు వేట పడవలను ధ్వంసం చేసి నీటిలో ముంచివేసిన ఘటన కలకలం రేపింది. మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో ఈ ఘటన జరిగినట్లు బాధిత మత్స్యకారులు తెలిపారు. దుండగులు పడవలను పగలగొట్టి మాగలేరులో ముంచివేయడంతో తీవ్రంగా నష్టపోయామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో పలుమార్లు వేట పడవలను ధ్వంసం చేసి నీటిలో ముంచివేసిన ఘటనలు జరిగాయని, అప్పట్లో మునిగిన కొన్ని పడవల ఆచూకీ ఇప్పటికీ లభించలేదని తెలిపారు. వరుస ఘటనలతో మత్స్యకారుల్లో భయాందోళన నెలకొంది. ముంచివేసిన పడవలను వెంటనే బయటకు తీసి తమకు న్యాయం చేయాలని, ఘటనకు పాల్పడిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

